


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శనివారం 27, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 178 | పేజీలు : 8 , వెల.2.00



## మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కొనసాగుతున్న ఉత్కంఠ

కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఉత్కంఠ కొనసాగుతోంది. జూన్ 28 లేదా జూన్ 29వ తేదీన కేంద్ర మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ముతో మంత్రివర్గ విస్తరణకు అనుకూలమైన తేదీలపై ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. కొత్త మంత్రివర్గంలోకి ఆర్బీఐ మాజీ గవర్నర్, ప్రధాని ముఖ్య కార్యదర్శి శక్తి కాంత దాస్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం ఉందని సమాచారం.అలాగే ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శాఖ మారుస్తారనే ప్రచారం సాగుతోంది.

2



## డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

2 లో..

- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకం
- అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాలి
- మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై అప్రమత్తత పెంచాలి
- డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలి
- అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టాలి
- ప్రజల్లో సరైన అవగాహన పెంచాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సమాజాన్ని డ్రగ్స్ నాశనం చేస్తాయి. డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర



ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.




## ఆపరేషన్ సిందూర్‌లో అమరులైంది వీరే.. కేంద్రం అధికారిక ప్రకటన..

ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశ రక్షణ కోసం అత్యున్నత త్యాగం చేసిన ఆరుగురు సైనికుల పేర్లను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా గతేడాది పాకిస్థాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో మనదేశం కొందరు వీర జవాన్లను కోల్పోయింది

## సనాతన ధర్మ నమ్మకంతో ఆడుకుంటే ఎవరినీ వదిలిపెట్టం

2



దేవరియా (ఉత్తర్ ప్రదేశ్), జూన్ 26: అయోధ్య రామమందిర విరాళాల అపహరణ కుంభకోణంపై ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘాటుగా స్పందించారు. 'సనాతన ధర్మం, కోట్ల మంది ప్రజల నమ్మకానికి అయోధ్య ఒక పవిత్రమైన చిహ్నం. అటువంటి పవిత్రమైన నమ్మకంతో ఆడుకోవాలని చూసే లేదా దానికి విఘాతం కలిగించే ఎంతటి వారినైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు' అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

2




## తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు

తెలంగాణ రాష్ట్ర పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## రామ జన్మభూమి ట్రస్ట్ అవినీతి వ్యవహారంలో వాస్తవాలు చెప్పాల్సిందే: ఎంపీ చామల



2

అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ విరాళాల అవకతవకలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్‌కు సంబంధించి ఎలాంటి అవినీతి జరగలేదని కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారని.. కానీ యూపీ సిట్ పోలీసులు చంపత్ రాయ్ మనుషులను అరెస్టు చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజల సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని విరాళాలు వసూలు చేశారని అన్నారు. చంపత్ రాయ్‌ను ట్రస్ట్ కార్యదర్శి పదవి నుంచి తప్పించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

2



## అయోధ్య నిధుల దుర్వినియోగం.. ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా..

## తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు నియామకం

హైదరాబాద్,

తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజును నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెలాఖరుతో ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం ముగియనుంది. ఆ వెంటనే సంజయ్ జాజు బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా, రాష్ట్ర పరిపాలనపై ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శిగా పనిచేశారు.రాష్ట్ర విభజన తర్వాత ఆయనను తెలంగాణ కేడర్‌కు కేటాయించారు. అయితే, 2014 అక్టోబర్ నెలలో డిప్యూటేషన్ పైన కేంద్ర సర్వీసుకు వెళ్లిన సంజయ్ జాజు.. 2018, మార్చి వరకు ఎన్‌హెచ్ఐడీసీఎల్ డైరెక్టర్‌గా, ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శిగా పని చేశారు. 2024 నుంచి కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం.. కేంద్ర సర్వీసుల్లో ఉన్న సంజయ్ జాజును తిరిగి మాతృ రాష్ట్ర కేడర్‌కు (తెలంగాణకు) పంపుతూ కీలక నిర్ణయం తీసుకుంది.





2

## కాంగ్రెస్ రుణమాఫీ పేరుతో రైతులకు మోసం: కేటిఆర్

## విద్యాశాఖ మంత్రిగా రేవంత్ ఫెయిల్: జీవన్ రెడ్డి



2

నిరుద్యోగులను సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగం చేస్తోందని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ఆరోపించారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదల చేయడం లేదని, బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో రేవంత్ చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు.

అర్జున్ సమాచారమ్

# మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కొనసాగుతున్న ఉత్కంఠ

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఉత్కంఠ కొనసాగుతోంది. జూన్ 28 లేదా జూన్ 29వ తేదీన కేంద్ర మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ముతో మంత్రివర్గ విస్తరణకు అనుకూలమైన తేదీలపై ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. కొత్త మంత్రివర్గంలోకి ఆర్బీఐ మాజీ గవర్నర్, ప్రధాని ముఖ్య కార్యదర్శి శక్తి కాంత దాస్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం ఉందని సమాచారం.అలాగే ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శాఖ మారుస్తారనే ప్రచారం సాగుతోంది. ఆమెకు విద్యాశాఖ కేటాయిస్తారనే చర్చ నడుస్తోంది. కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను మళ్లీ మంత్రివర్గంలోకి తీసుకుంటారు. ఎన్డీఏకు మద్దతు ఇచ్చిన శివసేనకు ఈ మంత్రివర్గంలో చోటు లభించే అవకాశం ఉంది. ఆ పార్టీ ఎంపీ శ్రీకాంత్ షిండేకు మంత్రి పదవి లభించనుంది.కొత్త మంత్రుల జాబితాలో ఎంపీలు అరుణ్ గోవిల్, విష్ణుదత్ శర్మ, జనార్దన్ సింగ్ సిగ్రీవాల్ పేర్లు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం ప్రస్తుత ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరిని కేబినెట్ నుంచి తప్పించే అవకాశం ఉంది. పంజాబ్‌లో పార్టీ బలోపేతం కోసం రవ్‌నీత్ బిట్టు స్థానంలో తరుణ్ చుగ్‌కు స్థానం కల్పించనున్నారు. కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాదవ్‌తోపాటు మనోహర్ లాల్ ఖట్టర్ శాఖలు మార్చే అవకాశం ఉంది. కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్, హర్దీప్ సింగ్ పూరీతోపాటు అరడజను మంది సహాయ మంత్రులను మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశం ఉందనే ప్రచారం కొనసాగుతోంది.

# ఆపరేషన్ సిందూర్‌లో అమరులైంది వీరే.. కేంద్రం అధికారిక ప్రకటన..

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశ రక్షణ కోసం అత్యున్నత త్యాగం చేసిన ఆరుగురు సైనికుల పేర్లను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా గతేడాది పాకిస్థాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో మనదేశం కొందరు వీర జవాన్లను కోల్పోయింది ఆపరేషన్ సిందూర్ సమయంలో ఐదుగురు ఆర్మీ అధికారులతో పాటు ఓ అగ్నివీర్ వీరమరణం పొందారు. వారి పేర్లను నేషనల్ వార్ మెమోరియల్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ప్రాణాలు కోల్పోయిన వీరుల పేర్లను న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకంలో ప్రత్యేక గ్రానైట్ శిలలపై చెక్కనున్నారు. వీరిలో ఇద్దరికి ఇప్పటికే అత్యున్నత శౌర్య పురస్కారాలు కూడా లభించాయి.ఈ ఆరుగురు అమరవీరుల్లో రైఫిల్‌మన్ సునీల్ కుమార్‌కు మరణానంతరం 'వీర్ చక్ర' పురస్కారం లభించింది అలాగే భారత వైమానిక దళానికి చెందిన సార్జెంట్ సురేంద్ర కుమార్‌కు 'వాయు పతకం' ప్రదానం చేశారు. ఇక, వీర మరణం పొందిన వారిలో తెలుగు వ్యక్తి అయిన మురళీ నాయక్ కూడా ఉన్నారు. ఆయన జమ్ము,కశ్మీర్‌లోని సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ పాక్‌తో జరిగిన ఎదురు కాల్పుల్లో అమరుడయ్యారు.

# అయోధ్య నిధుల దుర్వినియోగం.. ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా..

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అయోధ్య రామమందిర విరాళాల వ్యవహారంపై కొనసాగుతున్న వివాదం మధ్య కీలక పరిణామం చోటుచేసుకుంది. శ్రీ రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. అలాగే ట్రస్టీ అనిల్ మిశ్రా కూడా తన బాధ్యతల నుంచి వైదొలిగినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇద్దరూ నైతిక బాధ్యత వహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.విరాళాల లెక్కింపులో, నగదు నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ) విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే ఎనిమిది మందిపై కేసులు నమోదయ్యాయి. ఆలయ ఖాతాల నుంచి దాదాపు రూ. 7-7.5 కోట్లు గల్లంతయ్యాయని నివేదికలు సూచిస్తున్నాయి. అయితే అధికారిక లెక్కలు ఇంకా వెలువడలేదు. కాగా, రెండు రోజుల క్రితం సిట్ తమ ప్రాథమిక నివేదికను యూపీ సర్కారుకు సమర్పించింది.అయోధ్య రామాలయానికి వచ్చిన విరాళాలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు (ాఎశీసప్త్రుఖు అవఘం). ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. వారిలో చంపత్ రాయ్ డ్రైవర్ కూడా ఉన్నారు. దీంతో నైతిక బాధ్యత వహిస్తూ చంపత్ రాయ్ తన పదవికి రాజీనామా చేశారు.

# సనాతన ధర్మ నమ్మకంతో ఆడుకుంటే ఎవరినీ వదిలిపెట్టం: జీవీ యోగి ఆదిత్యనాథ్

దేవరియా (ఉత్తర్ ప్రదేశ్), అయోధ్య రామమందిర విరాళాల అపహరణ కుంభకోణంపై ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘాటుగా స్పందించారు. 'సనాతన ధర్మం, కోట్ల మంది ప్రజల నమ్మకానికి అయోధ్య ఒక పవిత్రమైన చిహ్నం. అటువంటి పవిత్రమైన నమ్మకంతో ఆడుకోవాలని చూసే లేదా దానికి విఘాతం కలిగించే ఎంతటి వారినైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు' అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.యూపీలోని దేవరియాలో జరిగిన ఓ బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి, మందిర విరాళాల వివాదంలో జరిగిన తాజా అరెస్టులను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల మతపరమైన సెంటిమెంట్లతో, నమ్మకాలతో చెలగాటమాడితే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

' నివేదికతో రంగంలోకి పోలీసులు.. చర్యలు ప్రారంభం

ఈ విరాళాల దుర్వినియోగం వ్యవహారంపై వెల్లువెత్తిన ఆరోపణలను తేల్చేందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్ గతంలోనే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిజా నిజాలు పూర్తిగా వెలుగులోకి వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాజాగా ాఖు బృందం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వడంతో, పోలీసులు పక్కా ఆధారాలతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విరాళాల లెక్కింపు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు తేలిన ఎనిమిది మంది నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. అరెస్టయిన నిందితులను పోలీసులు ప్రస్తుతం తమ ఆధీనంలోకి తీసుకుని, ఈ భారీ నిధుల మళ్లింపు వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు లోతుగా విచారిస్తున్నారు.

ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్

ఇంతకుముందు అయోధ్య పర్యటనలో భాగంగా సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. ఈ వ్యవహారాన్ని రాజకీయ రంగు పూసి, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రతిపక్షాలైన కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో రామాలయ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారే ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ ఎవరి వద్దనైనా ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలు ఉంటే నేరుగా ాఖు కి సమర్పించవచ్చని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే చరిత్రలో నిలిచిపోయేలా కఠిన శిక్షలు పడేలా చేస్తామని సీఎం పునరుద్ఘాటించారు. ఆలయ పవిత్రతను, భక్తుల నమ్మకాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని యోగి ఆదిత్యనాథ్ తేల్చి చెప్పారు.

# డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకం

అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై అప్రమత్తత పెంచాలి

డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలి

అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టాలి

ప్రజల్లో సరైన అవగాహన పెంచాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

సమాజాన్ని డ్రగ్స్ నాశనం చేస్తాయి. డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు,




నైతిక విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# రామ జన్మభూమి ట్రస్ట్ అవినీతి వ్యవహారంలో వాస్తవాలు చెప్పాల్సిందే: ఎంపీ చామల

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ విరాళాల అవకతవకలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్‌కు సంబంధించి ఎలాంటి అవినీతి జరగలేదని కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పారని.. కానీ యూపీ సిట్ పోలీసులు చంపత్ రాయ్ మనుషులను అరెస్టు చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజల సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని విరాళాలు వసూలు చేశారని అన్నారు. చంపత్ రాయ్‌ను ట్రస్ట్ కార్యదర్శి పదవి నుంచి తప్పించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. యూపీ సీఎం పదవికి యోగీ ఆదిత్య నాథ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇది యూపీకి సంబంధించిన వ్యవహారం కాదని.. దేశ ప్రజలకు సంబంధించిన అంశమన్నారు.అయోధ్య రామ జన్మభూమి ట్రస్ట్ పేరుతో రూ.200 కోట్లు అవినీతి చేశారని ఎంపీ ఆరోపణలు చేశారు. రాముడి పేరు చెప్పి వసూలు చేసిన డబ్బుతో ఏం చేస్తున్నారో బీజేపీ ప్రజలకు చెప్పాలన్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ ఎంపీలు 20 మందిని, మహారాష్ట్రలో శివసేన ఉద్ధవ్ థాక్రే ఎంపీలు 6 మందిని.. ఒక్కొక్కరికీ రూ.75 కోట్లు ఇచ్చి బీజేపీ కొనుగోలు చేసిందంటూ వ్యాఖ్యానించారు. రామ జన్మభూమి ట్రస్ట్ అవినీతి వ్యవహారంలో ప్రధాని మోదీ, అమిత్ షా, యోగి ఆదిత్య నాథ్ ప్రజలకు వాస్తవాలు చెప్పాలన్నారు.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కాపాడారని చామల మండిపడ్డారు. చంపత్ రాయ్, అనిల్ మిశ్రాను పదవి నుంచి తప్పించి చేతులు దులుపుకుంటే సరిపోదన్నారు. దేశంలో ప్రజలు ఏ స్థితిలో ఉన్నా అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం విరాళాలు ఇచ్చారన్నారు. 'ప్రజలు దేవుడి కోసం డబ్బులు ఇచ్చారు. మీరు దోచుకోవడం కోసం కాదు' అంటూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా బదిలీలలో భాగంగా ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్‌ను నియమించారు. అలాగే ఇప్పటివరకు సీఎంఓలో సేవలందించిన అజిత్‌రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొత్త బాధ్యతలను అప్పగించారు. జీఏడీ ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమితులయ్యారు.ఈ క్రమంలోనే పలువురు సీనియర్ అధికారులకు అదనపు బాధ్యతలను కూడా కేటాయించింది. విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులు కాగా.. ఆయనకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించగా.. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. చేనేత, హస్తకళల ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న సవ్యసాచి ఘోష్‌కు ఆ శాఖలోనే మరికొన్ని అదనపు బాధ్యతలను కేటాయించగా.. అదే శాఖకు జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవిని నియమించారు. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్‌రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే.. హెచ్ఎండీఏ (ఎవీణూా) జాయింట్ కమిషనర్‌గా కె. చంద్రకళను, తెలంగాణ రెడ్‌కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీని నియమించారు. ఆర్అండ్‌బీ (=ఒదీ) స్పెషల్ సెక్రటరీగా గంగాధర్‌కు బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఔవీజ) కొత్త కమిషనర్‌గా టి.వెంకన్నను నియమించారు. రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి అత్యంత కీలకమైన టూరిజం డైరెక్టర్‌గా కె.విద్యాసాగర్‌ను నియమించారు.

## సీఎం ముఖ్య సలహాదారుగా కె. రామకృష్ణారావు నియామకం..

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 30న పదవీ విరమణ చేయనున్న సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును ముఖ్యమంత్రికి అడ్వైజర్ ఒ ఎక్స్-ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్టీ నెం. 912 జారీ చేసింది. పరిపాలనలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవాన్ని వినియోగించుకునేందుకు రిటైర్మెంట్ రోజే ప్రభుత్వం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఈ నియామకానికి సంబంధించిన నిబంధనలు, షరతులను విడిగా జారీ చేస్తామని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# కాంగ్రెస్ రుణమాఫీ పేరుతో రైతులకు మోసం: కెటిఆర్

హైదరాబాద్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

సిఎం రేవంత్ రెడ్డి పాలనలో రైతులు అవస్థలు పడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో కెటిఆర్ పర్యటించారు. పరిగి నియోజకవర్గ బిఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మోసకారి కాంగ్రెస్ ను నమ్మొద్దని మాజీ సిఎం కెసిఆర్ ముందే చెప్పారని తెలియజేశారు. ప్రజలను దగా చేసి రేవంత్ అధికారం లోకి వచ్చాడని, రుణమాఫీ పేరుతో రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు సాయాన్ని వరుసగా మూడుసార్లు ఎగ్గొట్టిందని, రేవంత్ ను ఏమనాలో రైతులే చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమం గురించి రేవంత్ పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని, కౌలు రైతులకు రైతు బంధు ఇస్తామని, రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడంలో విఫలం ఎద్దేవా చేశారు. రైతులకు ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితం అని కెటిఆర్ పేర్కొన్నారు.

# విద్యాశాఖ మంత్రిగా రేవంత్ ఫెయిల్: జీవన్ రెడ్డి

హైదరాబాద్:

నిరుద్యోగులను సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగం చేస్తోందని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ఆరోపించారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదల చేయడం లేదని, బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో రేవంత్ చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. జివో-9 లోని 4 నిబంధనల అమలును హైకోర్టు నిలిపివేసిందని, విద్యార్థుల చదువుపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదా? అని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రిగా రేవంత్ ఫెయిల్ అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని మాజీ సిఎం కెసిఆర్ కొనసాగించారని కొనియాడారు. 30 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు



రీయింబర్స్ మెంట్ విడుదల చేయలేదని, విద్యార్థులు సర్టిఫికెట్లు కూడా పొందలేకపోతున్నారని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రూ.10 వేల కోట్లు బకాయిలు పడ్డదని, ప్రభుత్వం ఫీజు చెల్లించకుండా జివో నెం.9ని తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. విద్యార్థులకు ఆర్థిక స్థోమత లేకనే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకమని, విద్యార్థులే ఫీజు చెల్లించుకుంటే ప్రభుత్వం ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఫీజు చెల్లిస్తుందో..లేదో తెలియదు కానీ విద్యార్థులు మాత్రం ఫీజు చెల్లించాల్సి వస్తుందని, కెసిఆర్ పై కోపంతో పథకాలు నిలిపివేస్తే రాష్ట్రం నష్టపోతుందని, జివో నెం.9ని ప్రభుత్వం రద్దు చేయాలని జీవన్ రెడ్డి కోరారు.

# ఎపిలో క్రియేటివ్ ఎకానమి విప్లవం

### జూలై నెలలో మెగా ఫిల్మ్ వర్క్‌షాప్

### యువతకు ఆధునిక సినీ సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ

### సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**అమరావతి,**

:నవ్యాంధ్రలో సరికొత్త 'క్రియేటివ్ ఎకానమి విప్లవం'కు శ్రీకారం చుట్టనున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాష్ట్రంలోని స్థానిక యువత ప్రతిభను ప్రోత్సాహించడంతో పాటు.. యువతకు ఆధునిక సినీ సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జూలై నెలలో మెగా ఫిల్మ్ వర్క్‌షాప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. గురువారం సచివాలయంలో మంత్రిని జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు కలిసి పలు అంశాలపై చర్చించారు. సినీ పరిశ్రమకు సంబంధించిన 24 క్రాఫ్ట్స్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఏఐ ఆధారిత ఫిల్మ్ మేకింగ్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 24 క్రాఫ్ట్స్ శిక్షణకు సంబంధించి జాడెక్స్ సంస్థ రూపొందించిన యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. యువతకు ప్రపంచ స్థాయి ఫిల్మ్ మేకింగ్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. సినీ, మీడియా రంగాల్లో కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమి బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను రూపొందించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# ట్రిపుల్ తలాక్ ఉండాల్సిందే

### బహుభార్యత్వం కూడా సమర్థనీయమే

### మహారాష్ట్ర అసెంబ్లీలో ఎన్‌సిపి ఎమ్మెల్యే సనా మాలిక్ వ్యాఖ్యలు

### తిప్పికొట్టిన బిజెపి ఎమ్మెల్యేలు..పాక్‌కు వెళ్లాలని హితవు

**ముంబై,**

మహారాష్ట్ర రాజకీయాల్లో యూనిఫామ్ సివిల్ కోడ్, ట్రిపుల్ తలాక్ అంశాలపై కొత్త వివాదం చెలరేగింది. ఎన్‌సీపీ అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యే సనా మాలిక్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అలాగే ఆమె వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు కూడా వస్తున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే సానా మాలిక్ చేసిన ప్రకటన కలకలం రేపింది. భారత్ లో ఖురాన్ ఆధారిత చట్టాలను అమలు చేయాలని, ట్రిపుల్ తలాక్‌ను సమర్థించాలని మాలిక్ డిమాండ్ చేశారు. పాకిస్తాన్, ఖురాన్, ముస్లిం వ్యక్తిగత చట్టాలను ఉటంకిస్తూ, భారతదేశంలో ఇస్లామిక్ చట్టాన్ని అమలు చేయాలని ఎన్‌సీపీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. పాకిస్తాన్ లాగే, భారత్ కూడా ఇస్లామిక్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆమె తెలిపారు. ట్రిపుల్ తలాక్‌ను సమర్థిస్తూ సనా మాలిక్.. విడాకులలో వివిధ రూపాలు ఉన్నాయి. తలాక్-ఎ-హసన్, తలాక్-ఎ-అహ్సన్, తలాక్-ఎ-బిద్దత్ అనే మూడు రకాల విడాకులు ఉన్నాయి. ట్రిపుల్ తలాక్‌కు సంబంధించి ఆమోదించిన చట్టం, అప్పటికే ఆచరణలో విస్తృతంగా అమలులో లేని ఒక వ్యవస్థపై ఆధారపడి ఉంది.




దాని ప్రస్తావన ఎక్కడా లేదు. ఆ తర్వాత బహుభార్యత్వం గురించి మాట్లాడుతూ, బహుభార్యత్వం కేవలం ఒక మతంలోనే కాకుండా, ప్రతి మతంలోనూ ప్రబలంగా ఉంది. ముస్లింలలో బహుభార్యత్వం గురించి బోధిస్తారు. దానిని పాటించాలి. దీని కోసం ఒక చట్టాన్ని రూపొందించాలని అన్నారు. తన వ్యాఖ్యలకు సంబంధించి సనా మాలిక్ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో ఒక వీడియోను పంచుకున్నారు. ట్రిపుల్ తలాక్ చట్టం అమలుపై అసెంబ్లీలో తన అభిప్రాయాన్ని వెల్లడించానని, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా అన్ని మతాలకు సమానంగా వర్తించే చట్టాలు ఉండాలని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, ఈ అంశంపై జరిగిన చర్చలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి యోగేష్ కదమ్ స్పందించారని, చట్టాలు అమల్లోకి వచ్చిన తర్వాత అవి అన్ని మతాలకు వర్తిస్తాయని ఆయన చెప్పినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు సనా మాలిక్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రభుత్వ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే నితేష్ రాణెళి మాట్లాడుతూ, ట్రిపుల్ తలాక్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకున్నప్పటికీ, అసెంబ్లీలోని కొందరు ఖురాన్, ముస్లిం గ్రంథాలను ఉటంకిస్తూ యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ)ని ఇప్పటికీ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. యూసీసీ గురించి రాజ్యాంగంలో ప్రస్తావించారు, కానీ కొందరు తమ చట్టవిరుద్ధ చర్యలను సమర్థించుకోవలసి వచ్చినప్పుడు మాత్రమే దానిని ప్రస్తావిస్తారు. ఎవరైనా దేశ చట్టాలను, రాజ్యాంగాన్ని పాటించకూడదనుకుంటే, వారు తమ పదవికి రాజీనామా చేసి పాకిస్తాన్‌కు వెళ్ళిపోవాలి అని సూచించారు.

# జూలైలో అమరావతి ఆస్పత్రి పనులు

### ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వెల్లడి

**అమరావతి,**

:హైదరాబాద్‌లో బసవతారకం ఆస్పత్రి ఇంకా విస్తరణ జరుగుతుందని ఆ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు. అమరావతిలో కూడా బసవతారకం ఆస్పత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. బాలయ్య నటిస్తున్న112వ సినిమా అమరావతిలో గురువారం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ఈ మూవీ ప్రారంభోత్సవ వేడుకలకు మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్ ముఖ్య అతిథులుగా హాజరై.. క్లాప్ కొట్టి, కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. జులైలో ఆస్పత్రి పనులు ప్రారంభమవుతాయని వివరించారు. 2028లో మొదటి దశ పనులు పూర్తి అవుతాయని చెప్పుకొచ్చారు. బసవతారకం ఆస్పత్రి నిర్మాణం కోసం వర్కర్లు పగలు, రాత్రుళ్లు కూడా కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. వర్షాకాలం కావడంతో పనులు కొంత ఆలస్యమయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతోనే ఈ ఆస్పత్రి నిర్మిస్తున్నామని బాలకృష్ణ పేర్కొన్నారు.

# నల్లగొండలో నలగురి అనుమానాస్పద మృతి కేసు

### పోలీసుల అదుపులో ఆరుగురు సుపారీ హంతకులు ?

**నల్గొండ,**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురి అనుమానాస్పద మృతి కేసు కీలక మలుపు తిరిగింది. భార్యాభర్తలు మహ్మద్ సుల్తాన్(45), హసీనా(38), కుమారుడు ముజామిల్(20), కూతురు అఫోర(14)ను నిందితులు విచక్షణారహితంగా హత్య చేసినట్టు పోలీసులు గుర్తించారు. సుపారీ గ్యాంగ్‌లోని ఆరుగురు సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్టు సమాచారం. కుటుంబ గొడవలు, ఆస్తి తగాదాలే హత్యలకు కారణంగా భావిస్తున్నారు. ఈనెల 22న హత్యలు జరగ్గా.. ఘటనాస్థలిలో ఏ ఒక్క ఆధారం లభ్యం కాకపోయినప్పటికీ పోలీసులు తీవ్రంగా శ్రమించి .. సుపారీ గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. పదునైన ఆయుధంతో దాడిచేసి హత్య చేసినట్లు ఫోరెన్సిక్ నివేదికలో తేలిందని పోలీసులు తెలిపారు. నగరంలోని ప్రకాశం బజార్‌లో సుల్తాన్ బ్యాగులు విక్రయించే వ్యాపారం చేస్తున్నారు. దంపతుల మధ్య కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. మద్యం తాగి తరచూ ఇంటికి వచ్చి సుల్తాన్ గొడవ పెట్టుకునేవారని స్థానికులు చెబుతున్నారు. వీరి కుమారుడు ముజామిల్ ఏసీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. హసీనా ఓ ప్రైవేటుపాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. కుమార్తె అఫోర ఇదే పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. సుల్తాన్ మొదటి భార్య మృతిచెందింది. హసీనాతో రెండో వివాహం కాగా ఇప్పుడున్న పిల్లలిద్దరూ సుల్తాన్ మొదటి భార్య పిల్లలని స్థానికులు చెబుతున్నారు.

# గోడౌన్ కూలిన ఘటనలో 8కి చేరిన మృతుల సంఖ్య

### కొనసాగుతున్న సహాయక చర్యలు..సిఎం పర్యవేక్షణ

**కోల్‌కతా,**

మహానగరంలోని తరతల ప్రాంతంలో గోడౌన్ కుప్పకూలిన సంఘటనలో మరణించిన వారి సంఖ్య 8కి పెరిగింది. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించామని అధికారులు వివరించారు. మరో18 మంది గోడౌన్ శిథిలాల కింద చిక్కుకున్నారని తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో గోడౌన్‌లో 60 మంది వరకు కార్మికులు ఉన్నారని వివరించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భారత ఆర్మీ, నగర పోలీసులతోపాటు స్థానికుల సహకారంతో సహయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే.. మంత్రులతో కలిసి సీఎం సువేందు అధికారి ఘటన స్థలానికి చేరుకున్నారు. స్వయంగా సహాయక చర్యలను పర్యవేక్షించారు. మరో వైపు బాధితుల కుటుంబ సభ్యుల కోసం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కంట్రోల్ రూం.. 8697981070, 033 22143526, 033 22535185 నెంబర్లు విడుదల చేసింది. బుధవారం సాయంత్రం ఈ గోడౌన్ కూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటన జరిగిన వెంటనే ఐదుగురు కార్మికులు మరణించగా.. 20 మంది తీవ్రంగా గాయపడిన విషయం విదితమే.

------------

# పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం

### దక్షిణ్ ఎనర్జీ' పరిశ్రమ అగ్నిప్రమాదంలో ఇద్దరు మృతి

### ఘటనపై ఆరా తీసిన సిఎం చంద్రబాబు

### తక్షణ సహాయ చర్యలకు ఆదేశం

### డిప్యూటి సిఎం పవన్, మంత్రి లోకేశ్ తదితరుల దిగ్భ్రాంతి

**అనకాపల్లి,**

పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున ప్లాస్టిక్ పైరోలిసిస్ ఆయిల్ తయారీ కంపెనీ దక్షిణ్ ఎనర్జీలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పలువురు కార్మికులు ఫ్యాక్టరీలోనే చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా.. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. ఘటన గురించి తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవైపు పోలీసులూ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా సిటీలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మా సిటీలోని 'దక్షిణ్ ఎనర్జీ' పరిశ్రమలో జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై సంతాపం వ్యక్తం చేశారు. మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే, ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులను తక్షణమే ఆదుకోవాలని, అత్యంత మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలని వేగవంతం చేశామని అధికారులు తెలిపారు. ప్రమాద తీవ్రతను గమనించి ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ కేంద్రం నుంచి మరొక ఫైర్ ఇంజన్‌ను తక్షణమే ఘటనా స్థలానికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు. ఇకపోతే అగ్నిప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరోవైపు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. 'దక్షిణ ఎనర్జీ కెమికల్ ఫ్యాక్టరీ'లో జరిగిన అగ్ని ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రమాదంపై ఆరా తీసిన ఉపముఖ్యమంత్రి... ఇద్దరు కార్మికులు మరణించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని పవన్‌కు అధికారులు తెలియజేశారు. పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించాలని డిప్యూటీ సీఎం సూచించారు. విశాఖపట్నం పరిసర పారిశ్రామిక ప్రాంతాల్లోని అన్ని సంస్థల్లో తక్షణమే భద్రతా తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఫార్మాసిటీ ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కూడా స్పందించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం విషాదకరమని పేర్కొన్నారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాల అమలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని తేల్చి చెప్పారు. ప్రమాదంపై పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు కూడా విచారం వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదం దురదృష్టకరమని, క్షతగాత్రులకు అధికార యంత్రాంగం మెరుగైన వైద్యం అందిస్తోందని పేర్కొన్నారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని.. పూర్తి వివరాలు త్వరలోనే తెలుస్తాయని అన్నారు.

# భూకంపాలపై గూగుల్ ముందే హెచ్చరికలు

### స్మార్ట్ ఫోన్లకు అలర్ట్‌లు పంపిన గూగుల్

### సోషల్ మీడియాలో స్క్రీన్ షాట్లు ప్రత్యక్షం

**కారకస్,**

వందేళ్లలోనే ఎన్నడూ చూడని ప్రకృతి విపత్తుతో వెనెజువెలా దేశం అల్లాడిపోతోంది. వరుసగా రెండు శక్తిమంతమైన భూకంపాల ధాటికి అనేక భవనాలు నేలమట్టమై లక్షలాది మంది ప్రజలు వీధినపడ్డారు. కాగా.. ఈ భూకంపాలు సంభవించడానికి కొన్ని క్షణాల ముందు గూగుల్ పలు స్మార్ట్‌ఫోన్లకు దీని గురించి అలర్ట్‌లు పంపించినట్లు తాజాగా తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన కొన్ని స్క్రీన్‌షాట్లను నెటిజన్లు సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఈ అలర్ట్‌లు వచ్చినట్లు సమాచారం. ఆ తర్వాత కాసేపటికే భూకంపాలు సంభవించాయి. అధునాతన స్మార్ట్‌ఫోన్లలో యాక్సిలరోమీటర్ అనే పరికరం ఉంది. సాధారణంగా ఇది ఒక సెన్సార్. మీరు ఫోన్‌ను అడ్డంగా పట్టుకున్నప్పుడు స్క్రీన్‌ను ఆటోమేటిక్‌గా తిప్పుతుంది. అయితే, దీని వల్ల మరో ఉపయోగం కూడా ఉంది. ఈ సెన్సార్ కంపనాలను కూడా గుర్తించి కొలవగలదు. మనం ఉంటున్న ప్రాంతంలో భూమి నుంచి వెలువడే వైబ్రేషన్స్‌ను ఇది సేకరిస్తుంది. ఇవి భూకంపానికి దారితీసేంత బలంగా ఉంటే.. వెంటనే గూగుల్ ఆండ్రాయిడ్ ఎర్త్‌క్వేక్ అలర్ట్ సిస్టమ్‌కు సిగ్నల్ పంపిస్తుంది. సుమారుగా ఏ ప్రాంతంలో భూకంపం వచ్చే అవకాశం ఉందో కూడా చెబుతుంది. ఒక స్మార్ట్‌ఫోన్ నుంచి ఈ సిగ్నల్ అందిన వెంటనే.. గూగుల్ సర్వర్ ఆ ప్రాంతంలోని మిగతా ఫోన్లలోని యాక్సిలరోమీటర్లను పరిశీలిస్తుంది. అత్యధిక ఫోన్లు ఇలాంటి ప్రకంపనలే గుర్తిస్తే.. వెంటనే భూకంపం వస్తుందని అంచనా వేసి ఆ ప్రాంతానికి అలర్ట్స్ పంపిస్తుంది. ఈ పక్రియ శరవేగంగా జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 కోట్ల ఆండ్రాయిడ్ ఫోన్లలో ఈ ఫీచర్ ఉన్నట్లు గూగుల్ తెలిపింది. సాధారణంగా భూకంపం అనేది ఒక్కసారిగా వచ్చే కుదుపు కాదు. తరంగాల రూపంలో సంభవిస్తుంది. తొలుత ప్రైమరీ వేవ్స్ వస్తాయి. ఇవి సెకనుకు ఆరు కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఆ తర్వాత సెకండరీ వేవ్స్ వస్తాయి. ఇవి సెకనుకు 3-4 కిలోమీటర్ల వేగంతో పయనిస్తాయి. భూకంపం వల్ల జరిగే అత్యధిక నష్టానికి ఈ తరంగాలే కారణం. ఇక, మన స్మార్ట్‌ఫోన్లు గుర్తించేవి ప్రైమరీ వేవ్స్‌నే. ఇవి రాగానే సర్వర్‌కు సిగ్నల్ ఇస్తాయి. అందువల్ల.. సెకండరీ వేవ్స్ రావడానికి ముందే గూగుల్ సర్వర్లు సమాచారాన్ని సేకరించి అలర్ట్ ఇవ్వడానికి సమయం లభిస్తుందని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు. భూకంప తీవ్రతను అంచనా వేసినదాని బట్టి.. ఆండ్రాయిడ్ ఫోన్లు రెండు రకాల అలర్ట్‌లు ఇస్తుంటాయి. ఒకటి 'బి అవేర్ అలర్ట్'. ఇది తక్కువ తీవ్రతతో ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నప్పుడు ఇచ్చే సిగ్నల్. ఇక రెండోది 'టేక్ యాక్షన్ అలర్ట్'. మధ్యస్త, తీవ్ర స్థాయి భూకంపాల సమయంలో దీనిని జారీ చేస్తుంటుంది. దీన్ని టచ్ చేయగా.. భూకంపం వచ్చే అవకాశం ఉన్న పరిధిని చూపిస్తుంది. దీంతో పాటు విపత్తు సమయంలో సురక్షితంగా ఎలా బయటపడాలో తెలిపే కొన్ని సూచనలు చేస్తుంది. మన దేశంలోనూ 2023 నుంచి ఆండ్రాయిడ్ ఎర్త్‌క్వేక్ అలర్ట్ సిస్టమ్ యాక్టివ్‌లో ఉంది. ఆండ్రాయిడ్ 5 అంతకంటే ఆధునిక వెర్షన్లలో ఈ ఫీచర్ ఉంది. అయితే, అలర్ట్‌లు రావాలంటే తప్పనిసరిగా ఫోన్‌లో మొబైల్ డేటా లేదా వై÷ ఆన్ చేసి ఉండాలి. ఒకవేళ ఈ అలర్ట్‌లు వద్దనుకునేవారు.. డివైజ్ సెట్టింగ్స్‌లో ఎర్త్‌క్వేక్/ఎమ్జగ్గ÷న్సీ అలర్ట్స్‌ను ఆఫ్ చేసుకోవచ్చు.



PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# ఏపీ, తెలంగాణలో మూడ్రోజుల పాటు భారీ వర్షాలు

## సంపాదకీయం...

# ప్రవేశ పరీక్షా.. ప్రయాస పరీక్షా?

నీట్ పరీక్షలో ఒత్తిడి పరీక్షా హాల్లోకి వెళ్లిన తర్వాత మొదలవదు; దానికి చాలా ముందే, రిజిస్ట్రేషన్ ప్రక్రియ నుంచే మొదలవుతుంది. 'మూడు సులభమైన దశల్లో పూర్తి చేసుకోవ చ్చు' అని చెప్పే నమోదు ప్రక్రియలోకి అడు గుపెడితే, ప్రతి దశలో ఎన్నో ఉపదశలు, అర్థం కాని సూచనలు, క్లిష్టమైన ఫారాలు ఎదురవుతా యి. ఒక్క చిన్న పొరపాటు జరిగినా పరీక్ష రాసే అవకాశమే పోతుందేమోననే భయం విద్యార్థులను వెంటాడుతుంది. ఆధార్ వంటి వివరాలు ఇప్పటికే ప్రభుత్వ డేటాబేస్‌లలో ఉన్నప్పటికీ, అదే సమాచారాన్ని మళ్లీ మళ్లీ నమోదు చేయాల్సి రావడం, అవసరం లేని వ్యక్తిగత వివరాలను నింపాల్సి రావడం విద్యార్థుల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. చెబుతోన్న నీట్ నిజంగా ప్రతిభావంతులను ఎంపిక చేయడానికేనా? లేక వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులను మొదటి దశలోనే బయటకు నెట్టేయడానికా? ఈ ప్రశ్న ఇప్పుడు లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రుల మనసుల్లో మళ్లీ మళ్లీ మెదులుతోంది. ఒక వైపు పరీక్ష పేరు 'ప్రవేశ పరీక్ష' అయినా, మరోవైపు దాని నిర్వహణ, ప్రశ్నాపత్రాల తీరు, పరీక్షా కేంద్రాల్లోని పరిస్థితులు చూస్తే ఇది వైద్య విద్యకు అర్హులైన వారిని ఎంపిక చేసే వ్యవస్థ కంటే, విద్యార్థులను అలసటకు గురిచేసే వడపోత యంత్రంలా మారిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దానికి చాలా ముందే, రిజిస్ట్రేషన్ ప్రక్రియ నుంచే మొదలవుతుంది. 'మూడు సులభమైన దశల్లో పూర్తి చేసుకోవచ్చు' అని చెప్పే నమోదు ప్రక్రియలోకి అడుగుపెడితే, ప్రతి దశలో ఎన్నో ఉపదశలు, అర్థం కాని సూచనలు, క్లిష్టమైన ఫారాలు ఎదురవుతాయి. ఒక్క చిన్న పొరపాటు జరిగినా పరీక్ష రాసే అవకాశమే పోతుందేమోననే భయం విద్యార్థులను వెంటాడుతుంది. ఆధార్ వంటి వివరాలు ఇప్పటికే ప్రభుత్వ డేటాబేస్‌లలో ఉన్నప్పటికీ, అదే సమాచారాన్ని మళ్లీ మళ్లీ నమోదు చేయాల్సి రావడం, అవసరం లేని వ్యక్తిగత వివరాలను నింపాల్సి రావడం విద్యార్థుల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. ఇది విద్యార్థులకు సౌకర్యం కల్పించే ప్రక్రియలా కాకుండా, వీలైనంత కఠినతరం చేసి ఎక్కువ మందిని తిరస్కరించే విధానంలా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. చాశ్రీంశీ =ఝుం – 'చేవెళ్ల డిక్లరేషన్' గుర్తుందా? చాంజవతీఅంవవెవత్ రిజిస్ట్రేషన్ అనే మొదటి అడ్డంకిని దాటితే, తర్వాతి సమస్య పరీక్షా కేంద్రాల కేటాయింపు. విద్యార్థి ఇచ్చిన చిరునామా, జిల్లా, ప్రాంతం వంటి వివరాలను తీసుకున్నప్పటికీ, పరీక్షా కేంద్రాలు చాలా దూర ప్రాంతాల్లో కేటాయించడం తరచూ జరుగుతోందని అభ్యర్థులు చెబుతున్నారు. ఒకే రాష్ట్రంలో ఉన్నప్పటికీ కేంద్రం చేరుకోవడానికి గంటల ప్రయాణం చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఇంత సమాచారం తీసుకున్న తర్వాత కూడా విద్యార్థికి దగ్గరలోని కేంద్రాన్ని కేటాయించలేకపోతే, ఈ వివరాలన్నీ ఎందుకు అడుగుతున్నారనే ప్రశ్న తలెత్తుతోంది. లేక పాఠ్యపుస్తకంలోని ప్రతి లైన్‌ను కంఠస్థం చేసుకున్న వారినే ఎంపిక చేయడానికా? అన్న సందేహం కలుగుతోందని విద్యార్థులు అంటున్నారు. ప్రశ్నలు.. విశ్లేషణా శక్తి, శాస్త్రీయ ఆలోచన, భావనలపై పట్టు వంటి అంశాలను పరీక్షించకుండా, పేర్లు, సూత్రాలు, చిన్నచిన్న వాస్తవాలను గుర్తుపెట్టుకునే సామర్థ్యాన్నే కొలుస్తున్నాయని విమర్శిస్తున్నారు. అందుకే కోచింగ్ సెంటర్లు 'అర్థం చేసుకోవడం' కంటే 'కంఠస్థం' చేయడంపైనే దృష్టి పెట్టి విజయాలు సాధిస్తున్నాయని చెబుతున్నారు. ఫలితంగా మంచి ర్యాంకులు సాధించినా, వైద్య విద్యలో మొదటి ఏడాది నుంచే ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఉదాహరణలుగా కనిపిస్తున్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది. పరీక్ష రోజున విద్యార్థులు ఎదుర్కొనే పరిస్థితులు మరింత కఠినంగా ఉంటాయి. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష మొదలైనా, కేంద్రం గేట్లు మధ్యాహ్నం 1 గంటకే మూసివేస్తారు.

## వాతావరణశాఖ భారీ రెయిన్ అలర్ట్ జారీ
## అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ

హైదరాబాద్,


నైరుతి రుతుపవనాలు ఏపీలో విస్తరిస్తున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో భారీ వానలు పడగా.. అమరావతి వాతావరణ కేంద్రం భారీ వర్షసూచన జారీ చేసింది. జూన్ 26వ తేదీన అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పోలవరం, పశ్చిమగోదావరి, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇక మిగతా జిల్లాల్లో కూడా పిడుగులతో కూడిన వానలు కురిసే అవకాశముందని, పొలాల్లో ఉండే కూలీలు, రైతులు, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. వర్షాలు పడే సమయంలో సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని పేర్కొంది. ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది.

గడిచిన 24 గంటల్లో పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లిలో 5.2 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదవ్వగా.. కృష్ణా జిల్లా గుడివాడలో 3.5 సె.మీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురంలో 3.5 సె.మీ, పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో 3.3 సె.మీ, ఏలూరు జిల్లా భీమడోలులో 3 సె.మీల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. ఇక ఏలూరు జిల్లా కైకలూరులో 2.9 సెంటీమీటర్లు, విజయనగరంలో 2.7 సె.మీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురంలో 2.6 సె.మీ, ఎన్టీఆర్ జిల్లా పాలేరు బ్రిడ్జి 2.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక రాయలసీమలో రాబోయే మూడ్రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ఈదురుగాలులు 40–50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయిని తెలిపింది. ఇక కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురవనుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగనుంది. ఏపీపై కూడా ఎల్‌నినో ప్రభావం ఉంటుందని, పంటల సాగు విషయంలో ప్రత్యామ్నాయలను ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అటు తెలంగాణలో రాబోయే మూడ్రోజుల పాటు భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. జూన్ 26,278వ తేదీల్లో మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది. ఇక జూన్ 27,28వ తేదీల్లో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో భారీ వానలు కురుస్తాయని తటిపింది. ఇక జూన్ 28,29వ తేదీల విషయానికొస్తే.. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరించింది. పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరిక జారీ చేసింది.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట




# కెనడా- బోస్నియా మ్యాచ్ డ్రా

: ఫిఫా ప్రపంచ కప్ 2026 గ్రూప్–బీ ప్రారంభ మ్యాచ్ ఫుట్‌బాల్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేపింది. టొరంటోలోని బీఎమ్‌ఓ స్టేడియం వేదికగా జరిగిన పోరులో సహ ఆతిథ్య దేశమైన కెనడా, బోస్నియా–హెర్జెగోవినా జట్ల మధ్య జరిగిన మ్యాచ్ 1–1 గోల్స్‌తో డ్రాగా ముగిసింది. మ్యాచ్ చివరి వరకు బోస్నియా ఆధిక్యంలో ఉంది. అందరూ ఆ జట్టే గెలుస్తుందని అనుకున్నారు. కానీ, చివరి నిమిషాల్లో కెనడా స్టార్ స్ట్రైకర్ కైల్ లారిన్ సబ్‌స్ట్యూట్‌గా వచ్చి అద్భుతమైన గోల్ చేశాడు. దీంతో జట్టును పరాజయం నుంచి రక్షించాడు. దీంతో ఈ టోర్నీలో ఇరు జట్లు చెరో పాయింట్‌తో తమ ఖాతాలను తెరిచాయి. ఇదిలా ఉండగా, అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో కెనడా ఇప్పటివరకు ఆడిన ఏడు ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో ఒక్క దాంట్లో కూడా గెలవకపోవడం గమనార్హం. మ్యాచ్ ప్రారంభమైన రెండో నిమిషంలోనే కెనడాకు గోల్ ఖాతా తెరవడానికి అవకాశం లభించింది. లూక్ డి ఫొగెరోల్స్‌కు గోల్ పోస్ట్ సమీపంలో బంతి అందింది. కానీ, అతను గోల్ కొట్టడంలో విఫలమయ్యాడు. ఆ మరుసటి నిమిషంలోనే బోస్నియా కూడా ఎదురుదాడికి దిగింది. లభించిన ఫ్రీ కిక్‌ను గోల్‌గా మార్చడంలో బోస్నియా ఆటగాడు మెమిచ్ తడబడ్డాడు. మ్యాచ్ 10వ నిమిషంలో కెనడాకు గట్టి షాక్ తగిలింది. బోస్నియా ఆటగాడు మెమిచ్‌ను ప్రమాదకరంగా కింద పడేసినందుకు కెనడా డిఫెండర్ అలిస్టైర్ జాన్‌స్టన్‌కు అంపైర్ పసుపు కార్డు చూపించారు. మ్యాచ్ 21వ నిమిషంలో బోస్నియాకు లభించిన కార్నర్ కిక్‌ను ఆ దేశ ఆటగాడు ఇవాన్ బేసిక్ అత్యంత చాకచక్యంగా డి–బాక్స్ లోకి పంపాడు. అక్కడ సిద్ధంగా ఉన్న సీద్ కొలాసినాక్ ఆ బంతిని ఫ్లిక్ చేయగా, కేవలం రెండు గజాల దూరం నుంచి జోవో లుకిచ్ అద్భుతమైన హెడర్‌తో బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. జోవో లుకిచ్‌కు ఇది అంతర్జాతీయ కెరీర్‌లో మొదటి గోల్ కావడం విశేషం. అంతేకాకుండా, 2014 తర్వాత ప్రపంచకప్‌లో బోస్నియా సాధించిన తొలి గోల్ ఇదే. ఈ గోల్‌తో బోస్నియా 1–0 తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. బోస్నియా ఖాతాలో గోల్ పడటంతో కెనడా ఒత్తిడిలో పడింది. స్టార్ ఆటగాడు జోనాథన్ డేవిడ్ గోల్ కోసం కొన్ని మంచి అవకాశాలను సృష్టించినప్పటికీ, బోస్నియా డిఫెండర్లు వాటిని తిప్పికొట్టారు. అయితే, సెకండాఫ్‌లో కెనడా చాకచక్యంగా ఆడింది. 53వ నిమిషంలో కెనడాకు మంచిఅవకాశం లభించింది.

# సెంచరీతో ఇషాన్ కిషన్ అరుదైన ఘనత!

టీమిండియా యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయి అందుకున్న ఆరో భారత బ్యాటర్‌గా నిలిచాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో బుధవారం లక్నో వేదికగా జరిగిన రెండో వన్డేలో సెంచరీ చేయడం ద్వారా ఇషాన్ కిషన్ ఈ ఫీట్ సాధించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి అద్వితీయమైన బ్యాటింగ్ చేసిన ఇషాన్ కిషన్ 71 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇషాన్ కిషన్‌కు ఇది రెండో వన్డే శతకం. 79 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 125 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 224 పరుగులు జోడించాడు. అయితే ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ తన 33వ పరుగుతో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు అతను 28 మ్యాచ్‌ల్లో 967 పరుగులు చేశాడు. అయితే 966 బంతుల్లోనే ఇషాన్ కిషన్ 1000 పరుగులు చేయడం గమనార్హం. వన్డేల్లో అతి తక్కువ బంతుల్లో 1000 పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ కిషన్ ఆరో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో హార్దిక్ పాండ్యా, కేదార్ జాదవ్, కపిల్ దేవ్, శుభ్‌మన్ గిల్, ఎంఎస్ ధోనీ ఇషాన్ కిషన్ కంటే ముందు వరుసలో ఉన్నారు. ఇషాన్ కిషన్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా శతకంతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో భారత్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. వన్డేల్లో అఫ్గానిస్థాన్‌పై అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాటర్‌గా కూడా ఇషాన్ కిషన్ నిలిచాడు. ఇయాన్ మోర్గాన్, రోహిత్ శర్మ మాత్రమే ఈ జాబితాలో ఇషాన్ కిషన్ కంటే ముందున్నాడు.



# యశస్వి జైస్వాల్ ఆల్‌ఫార్మాట్ ప్లేయర్

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. యశస్వి జైస్వాల్ ఆల్‌ఫార్మాట్ ప్లేయర్ అని, అతనికి వన్డేల్లో అవకాశం కల్పించాలని సూచించాడు. వైట్‌బాల్ క్రికెట్ ఆడే సామర్థ్యం యశస్వి జైస్వాల్‌కు ఉందని, కానీ జట్టులో చోటు లేదని తెలిపాడు. టెస్ట్ ఫార్మాట్‌లో రెగ్యులర్ ఓపెనర్‌గా కొనసాగుతున్న యశస్వి జైస్వాల్‌కు వన్డే ఫార్మాట్‌లో మాత్రం అవకాశం దక్కడం లేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతుండటంతో యశస్వికి వన్డే టీమ్‌లో చోటు లేకుండా పోయింది. ఒకవేళ వచ్చినా ఎక్కువగా బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తోంది. తాజాగా విరాట్ కోహ్లీ గాయంతో యశస్వి జైస్వాల్‌కు అఫ్ఘాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడే అవకాశం వచ్చింది. కానీ తుది జట్టులో అవకాశం దక్కుతుందా? అంటే అవునని చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే వీరేంద్ర సెహ్వాగ్.. భవిష్యత్తులో యశస్వి జైస్వాల్ మూడు ఫార్మాట్లలో ఆడుతాడని జోస్యం చెప్పాడు. 'యశస్వి జైస్వాల్ ఇప్పటివరకు కేవలం నాలుగు వన్డేలు మాత్రమే ఆడాడు. అందులో ఒక సెంచరీ నమోదు చేశాడు. కానీ తర్వాత అతనికి అవకాశాలు రాలేదు. ఎందుకంటే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. రోహిత్ శర్మ ఇంకా వన్డేల్లోనూ కొనసాగుతున్నాడు. దాంతో ఓపెనర్ స్లాట్ ఖాళీగా లేదు. త్వరలోనే రోహిత్ వన్డేలకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది. అప్పుడు యశస్వి జైస్వాల్‌కు ఓపెనర్‌గా అవకాశం దక్కుతుంది. అయితే అతనికి రుతురాజ్ గైక్వాడ్ నుంచి పోటీ తప్పదు. జట్టులోకి ముగ్గురు ఓపెనర్లను తీసుకుంటే మాత్రం యశస్వి జైస్వాల్ తప్పకుండా ఉంటాడు. ఇప్పుడు కూడా రోహిత్, గిల్ ఇతర క్రికెటర్ ఎవరైనా అందుబాటులో లేకుంటే యశస్వి జైస్వాల్‌కే తుది జట్టులో చోటు దక్కుతుంది. అంతేకానీ, సరిగ్గా ఆడకపోవడం వల్ల యశస్విని పక్కన పెట్ట లేదు. ఛాన్స్ వచ్చినప్పుడు చక్కగా ఆడాడని మాత్రం మరవకూడదు. మరో ప్లేయర్ ఇషాన్ కిషన్‌కు కూడా ఎక్కువగా వన్డే ఫార్మాట్‌లో అవకాశాలు దక్కడం లేదు. అతను ఈ ఫార్మాట్‌లో ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ చేశాడు. అతను పరిగణనలోకి తీసుకోవాల్సిన క్రికెటర్. అయితే యశస్వి జైస్వాల్‌కు రాబోయే కాలంలో అన్ని ఫార్మాట్లలోనూ చోటు కల్పించాల్సిన అవసరం ఉంది.'అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. వీరేంద్ర సెహ్వాగ్ వ్యాఖ్యలతో మాజీ క్రికెటర్ మనోజ్ తివారి కూడా ఏకీభవించాడు. యశస్వి జైస్వాల్‌ను తప్పకుండా జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. వన్డే ప్రపంచకప్ 2027 తర్వాత ఇద్దరూ క్రికెటర్లు రిటైర్మెంట్ తీసుకుంటారని, వారి స్థానాలను భర్తీ చేసే ఆటగాళ్లలో యశస్వికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని తివారి అభిప్రాయపడ్డాడు.

# రెండేళ్లుగా మత్స్యకారులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**నాడు మత్స్యకారులను కెసిఆర్ ఆదుకుంటే నేడు రేవంత్ రెడ్డి మా బ్రతుకులను ఆగం చేస్తున్నాడు**

**రెండు సంవత్సరాలుగా ఉచిత చేప పిల్లలు ఇవ్వలేదు మూడో సంవత్సరం కూడా ఎగనామం పెట్టాలని రేవంత్ రెడ్డి చూస్తుండు**

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించిన ముదిరాజ్ నాయకులు**

తెలంగాణలో మత్స్యకారులను రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేసి నిట్ట నిలువునా ముంచిందని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలు మండిపడ్డారు. శుక్రవారం రోజు ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు ఇవ్వకుండా మచ్చకర కుటుంబాలను మోసం చేసి నిండా ముంచిందని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా చెరువుకుంటలను ప్రక్షాళన చేసి మిషన్ కాకతీయ ద్వారా పూడిక తీసి లోతు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వాటి ద్వారా చెరువుకుంటలను నింపడమే కాకుండా అటు సాగునీరు ఇచ్చి రైతులను ఇటు ఉచితంగా చేప పిల్లలను చెరువుకుంట్లలో పోసి మత్స్యకారులు ఆర్థికంగా బలపడడానికి కృషి చేస్తే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉచితంగా చేప పిల్లలను ఇవ్వకుండా గత రెండు సంవత్సరాలుగా ఆర్థికంగా ఎదగకుండా చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యశాఖ కార్పొరేషన్ డబ్బులు కేటాయించకుండా మత్స్యకారులకు ఇవ్వాల్సినటువంటి సబ్సిడీ వాహనాలను ఇవ్వకుండా ఎగనామం పెట్టి నిండా ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరానికి ఇవ్వాల్సిన ఉచిత చేప పిల్లలను జూలై మాసంలోనే పంపిణీ చేయాలని అన్ని చెరువు కుంటలలో చెక్ జాములలో చేప పిల్లలు పోయాలని అదేవిధంగా సబ్సిడీ వాహనాలను అందించాలని లేకుంటే అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కీసరి పాపయ్య, రెడ్డి యాదగిరి ముదిరాజ్, రావుల రాజు, రేగుల దేవయ్య, యాట రాజేష్, బుస్స మహేష్, పండగ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## మొహర్రం పర్వదినం సందర్భంగా షర్బత్ వితరణ కార్యక్రమంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

**సిద్దిపేట నియోజకవర్గం ప్రజలంతా సుఖశాంతులతో, పరస్పర ప్రేమాభిమానాలతో జీవించాలని కోరుకుంటున్నాను**

**"షర్బత్ వితరణ సేవ మాత్రమే కాదు... ప్రేమ, ఐక్యత, మానవత్వాన్ని పంచే గొప్ప సంప్రదాయం."**



సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్‌జీఓస్ కాలనీకి చెందిన అజ్జు హజార్ మరియు వారి మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన షర్బత్ వితరణ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డిస్వయంగా షర్బత్ పంపిణీ చేస్తూ ప్రజలకు మొహర్రం పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మొహరం త్యాగం, ఐక్యత, మానవత్వానికి ప్రతీక అని పేర్కొంటూ, సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడుతూ, సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే ముస్లిం సోదర సోదరీమణులందరికీ మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, సామరస్యం, ఐక్యతతో సమాజం ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని కప్పతల్లి ఆట ఆడిన చిన్నారులు



సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో వరుణ దేవుని ప్రసన్నం చేసుకుంటూ వర్షాలు కురవాలని చిన్నారులు కప్పతల్లి ఆట ఆడారు. ఒక రోకలికి కప్పను కట్టి పిల్లలు దాని భుజాన మోసుకుంటూ ఇంటింటికి తిరిగి జలాభిషేకం చేశారు. కప్పతల్లి కప్పతల్లి కడుపునిండా నీళ్లు పోయి లీటో లీటో లీటన్ నీళ్లు పోయి అనే పాటతో వరుణ దేవుని వేడుకున్నారు. భారీ వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామదేవతలను వేడుకున్నారు. అనంతరం నల్ల పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వాసర బాలయ్య, జాప అంజయ్య కొలుపులస్వామి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్: కొత్త పట్టాదారులైన రైతులకు రైతు భరోసా పథకం దరఖాస్తుల ఆహ్వానం;



మరికల్, 26 జూన్ 2026: మండల వ్యవసాయ అధికారి మొయిజుర్ రహ్మాన్ ప్రకటించిన ప్రకారం, 15-06-2026 నాటికి కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఎ ఈ ఒ) కార్యాలయంలో 05-07-2026 వరకు దరఖాస్తు సమర్పించాలని అధికారులు సూచించారు. దరఖాస్తులతో పాటు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్ ప్రారంభ పేజి జిరాక్స్ మరియు పూర్తి చేసిన రైతు భరోసా దరఖాస్తు ఫారం తప్పనిసరిగా జతచేయవలెను. రైతులకి పథకం ద్వారా వచ్చే ప్రయోజనాలను ఎక్కువగా అవసరం ఉన్న రైతులు పొందేలా వేళగా దరఖాస్తుల స్వీకరణ జరగాలని అధికారి కోరారు. మండల వ్యవసాయ శాఖ తెలిపిన దిశానిర్దేశం ప్రకారం, అర్హులు చివరి తేదీకి వేచి ఉండకుండా అవసరమైన పత్రాలను సిద్ధం చేసి వెంటనే అధికారిక కార్యాలయంలో దరఖాస్తు సమర్పించుకోవాలి. వివరాలకు స్థానిక ఎ ఈ ఓ కార్యాలయం సంప్రదించవచ్చు.

## మరికల్ పరిధిలో జూన్ 28--30 వరకు భారీ పోలియో కార్యక్రమం;

)



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మరికల్ --- జాతీయ టీకాకరణ దినోత్సవం సందర్భంగా జూన్ 28, 29 మరియు 30 తేదీలలో పోలియో వ్యాప్తి నిరోధక కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తామని వైద్య అధికారి డా. రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఆదివారం, 28-06-2026 న పి హెచ్ సి మరికల్ పరిధిలో ఏర్పాటు చేసే 25 పోలియో బూత్‌లలో శూన్య నుంచి ఐదు ఏళ్లవరకైన పిల్లలకు ఉచిత పోలియో చుక్కలు వేయబడతాయి. తల్లిదండ్రులను తమ పిల్లలను సమీప బూత్‌కి తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. 29-06-2026 మరియు 30-06-2026 తేదీల్లో ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు స్వచ్ఛంద సహాయకులు ఇంటింటికీ వెళ్ళి బూత్‌కి రానివారైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందజేస్తారు.

## గంభీరావుపేట అడవుల్లో అల్లనేరేడు విత్తన బంతులు వెదజల్లిన ప్రకృతి బ్లెస్సి



చిన్న చేతుల పెద్ద సంకల్పం ప్రకృతి బ్లెస్సీ పచ్చని ప్రయాణం వయసు చిన్నదైనా పర్యావరణం పై చూపిన ప్రేమ హిమాలయమంతా, విత్తన బంతులతో అడవులను పెంచేందుకు బ్లెస్సి వేసిన అడుగులు చిరస్మరణీయం, అడవుల్లో వేసే ప్రతి విత్తు భావితరాలకు భవిష్యత్తు, తన తండ్రి ప్రకృతి ప్రకాష్ బాటలో తాను నడుస్తూ ప్రకృతితో పచ్చనిబంధం తో పయనిస్తుంది, తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికురాలు ప్రకృతి బ్లెస్సి (12 )సం, రాజన్న సిరిసిల్ల జిల్లా బద్దెనపల్లి గురుకులంలో ఈ సంవత్సరం ఏడవ తరగతి చదువుతున్నది,చిన్నతనం ఉండే ప్రకృతిని రక్షించేందుకు చిన్ని చేతులతో మూడు సంవత్సరాల వయసు నుండే లక్షల విత్తనాలను సేకరించి విత్తన బంతులను చేసి అడవికి అందించింది, విత్తన బంతులు తయారుచేసి 9 సంవత్సరాలుగా అడవుల్లో చల్లడం ద్వారా కేంద్ర రాష్ట్ర అవార్డులను సైతం అందుకుంటుంది, తన తండ్రి పర్యావరణ ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్ మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామాయణం ఆదర్శంగా తీసుకొని, ప్రకృతి పచ్చదనం అడవులు సంరక్షణ కోసం అడుగులు వేసింది. వనజీవి సినిమాలోను సైతం ప్రకృతి బ్లెస్సి కి అవకాశం లభించింది. మన జీవి సినిమాకు లభించిన గద్దర్ అవార్డును సైతం సినిమా డైరెక్టర్ వేముగంటి అవార్డును ప్రేమతో ప్రకృతి బ్లెస్సి చేతికి గవర్నర్ కార్యాలయంలో అందించారు. చిన్నారి బ్లెస్సి భావి తరతరాలకు పచ్చని ప్రకృతిని అందించారని,గంభీరావుపేట పెద్దమ్మ అడవులలో అల్లనేరేడు , సీతాఫల్, చింత, పులిచింత, నేరేడు విత్తనాలను మరియు విత్తన బంతులను వెదజలింది, ఈ సంవత్సరం అల్లనేరేడు చెట్ల క్రింద రాలిన విత్తనాలను మరియు తన తండ్రి కొనుగోలు చేసిన అల్లనేరేడు విత్తనాలను దాదాపు పదివేల విత్తనాలు మరియు విత్తన బంతులను అడవులలో వెతుజల్లింది, గత సంవత్సరం రాజన్న సిరిసిల్ల జిల్లా లోని , మానాల, శివగలపల్లి, లింగంపేట రుద్రంగి, జగిత్యాల జిల్లా కొండగట్టు అడవులలో సైతం విత్తనాలను వెదజల్లింది, బ్లెస్సి చిన్ననాటి నుండి పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడాలని లక్ష్యంతో, విత్తనాలను సేకరించి విత్తన బంతులుగా చేస్తుంది, తన తండ్రి పర్యావరణ ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్ సహకారంతో, తాను తయారు చేసిన సీడ్ బాల్స్ లను డ్రోన్ సహాయంతో తెలంగాణ ,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోనీ అడవులలో వేయించింది, ప్రకృతిలోని అడవులు మన ప్రాణమని అడవి జీవులను అడవులను కాపాడాలని వేడుకుంటుంది, ఈ భూమిపై మనుషులు లేకుంటే చెట్లు జీవిస్తాయి కానీ చెట్లు లేకుంటే మనుషుల జీవించలేరని ప్రతి ప్రాణికి పచ్చని ప్రకృతి ఎంతో ముఖ్యమని ప్రకృతి మనకు ప్రాణమని, అడవులను కాపాడాలని కోరింది, కొండలు కోణలు గుట్టలు ప్రకృతి మనకు ఇచ్చిన వరం కాబట్టి తుఫాను వరదలను తట్టుకునేందుకు ప్రకృతి ఏర్పాటు చేసిన గుట్టలను కాపాడాలని ప్రకృతిని రక్షించాలని కోరింది.. అడవులు గుట్టలు కనుమరుగవడంతోని కరువులు మన కళ్ళారా చూస్తున్నామనీ, ప్రకృతిని మోడు చేయవద్దని వేడుకొంది.. భావి తరతరాల జీవకోటి కి పచ్చని ప్రకృతిని అందించే బాధ్యత మనదని చిన్నారి ప్రకృతి బ్లెస్సి వివరించింది, బ్లెస్సి తో పాటు తన తండ్రి ప్రకృతి ప్రకాష్ ఆవునూరు హరిణి, సుజాత , అనసూయ, జాన్సన్, పాల్గొన్నారు,

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ



చింతకాని మండలం జగన్నాథపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అడిషనల్ డీసీపీ రామానుజం భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటించే మార్గాలు, సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు, వీఐపీ కాన్వాయ్ ప్రయాణించే రూట్లలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా చర్యల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## పీర్ల పండగ వైభవంగా ప్రారంభం -- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు

పీర్ల పండగ సందర్భంగా గద్వాల పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దేశంలో శాంతి, సౌభాగ్యం, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం పీర్లను సంప్రదాయబద్ధంగా అలంకరించి గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ వేడుకల్లో హిందూ, ముస్లిం మతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మత సామరస్యాన్ని చాటిచెప్పారు. యువకులు డప్పులు, సాంప్రదాయ వాయిద్యాల నడుమ ఉత్సాహంగా పాల్గొనగా, మహిళలు, చిన్నారులు కూడా భక్తిశ్రద్ధలతో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. పీర్ల పండగ మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తూ, ప్రతి సంవత్సరం ప్రజల భాగస్వామ్యంతో మరింత వైభవంగా కొనసాగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.



## ఎర్రబోడులో "తగరం వీరయ్య" కుటుంబానికి కాంగ్రెస్- సిపిఎం నాయకుల చేయూత..

కారేపల్లి : మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామానికి చెందిన తగరం వీరయ్య కుటుంబానికి





కాంగ్రెస్, సీపీఎం గ్రామ కమిటీలు ఆర్థిక సాయం అందించి భరోసా గా నిలిచారు. నిరుపేద కుటుంబమైన తగరం వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో దశదిన కర్మలు కోసమై కాంగ్రెస్ గ్రామ కమిటీ నుంచి రూ. 5వేలు, సీపీఎం గ్రామ కమిటీ నుంచి రూ. 4,700లు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. ఈ మేరకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్, సీపీఎం గ్రామ కమిటీ కి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్, సీపీఎం కమిటీలు ఎర్రబోడు గ్రామ ప్రజలు నిరుపేదలకు అండగా నిలుస్తూ ముమ్ముందు ఇలాంటి రెక్కాడితే డొక్కాడని నిరుపేద ప్రజలకు అండగా నిలవాలని ప్రశంశించారు. ఆర్థిక సాయం చేసిన వారిలో కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు ఈసాల నాగేశ్వరావు, కురసం సత్యనారాయణ, కడియాల సుధాకర్, గాదే ఉపేందర్, భూక్యా వెంకన్న, రమేష్, సీపీఎం గ్రామ కమిటీ నాయకులు వజ్జ రామారావు, కుర్సం శ్రీను, పండగ కొండయ్య, దమ్మాలపాటి ప్రభాకర్, కాటేపల్లి నవీన్,భోజడ్ల గోవింద రావు, పవన్, వెంకన్న,తదితరులు వున్నారు.

## మియాపూర్ సీఐ శివప్రసాద్‌పై వేటు:సీపీ కార్యాలయానికి అటాచ్



సివిల్ వివాదంలో తలదూర్చిన మియాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) శివప్రసాద్‌పై పోలీస్ ఉన్నతాధికారులు వేటు వేశారు. ఆయనను ప్రస్తుత విధుల నుంచి తప్పిస్తూ, సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయానికి అటాచ్ చేస్తూ సీపీ రమేష్ రెడ్డి అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు.మియాపూర్ పరిధిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యానికి, ఆ భవన యజమానికి మధ్య జరుగుతున్న వివాదంలో సీఐ శివప్రసాద్ నిబంధనలకు విరుద్ధంగా జోక్యం చేసుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై స్పందించిన పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి.. అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సివిల్ పంచాయితీలు, వివాదాల్లో తలదూర్చవద్దని స్పష్టమైన సూచనలు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులకు హెచ్చరికలు జారీ చేశారు.

## వీసా కేటుగాళ్ల గుట్టురట్టు: పొడిగింపు పేరుతో లక్షల మోసం, ఇద్దరి అరెస్ట్



దీర్ఘకాలిక వీసాలు ఇప్పిస్తామని, వీసా కాలపరిమితి పొడిగిస్తామని నమ్మించి అమాయకుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసిన ఇద్దరు నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన ప్రధాన నిందితుడు అర్జున్ రెడ్డి, అతని అనుచరుడు అంజయ్య రెడ్డి కలిసి సోషల్ మీడియాలో వీసా పొడిగింపునకు సంబంధించిన ఆకర్షణీయమైన ప్రకటనలు ఇచ్చారు.ఆ ప్రకటనలు చూసి వారిని ఆశ్రయించిన ఓ బాధితురాలికి, ఒకవేళ వీసా రాకపోతే డబ్బులు పూర్తిగా తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు పలు విడతలుగా వారి బ్యాంకు ఖాతాలకు భారీగా డబ్బులు బదిలీ చేశారు. ఆ తర్వాత వీసా ప్రక్రియ పేరుతో ఆమె వ్యక్తిగత పత్రాలను సేకరించిన నిందితులు, అదనపు డబ్బుల కోసం డిమాండ్ చేస్తూ ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయడం ప్రారంభించారు. రోజులు గడుస్తున్నా పని కాకపోవడంతో అనుమానం వచ్చిన బాధితురాలు వారిని గట్టిగా నిలదీయగా నిందితుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. తాను మోసపోయానని గ్రహించిన ఆమె వెంటనే గచ్చిబౌలిలోని సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.సీడీఆర్ విశ్లేషణ, బ్యాంకు ఖాతాల లావాదేవీల ధృవీకరణ, మొబైల్ లొకేషన్ ట్రాకింగ్ తదితర సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు నిందితులను పక్కాగా గుర్తించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.9.60 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇదే తరహాలో సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు ఇచ్చి వీరు ఇంకా చాలా మందిని మోసం చేసినట్లు పోలీసుల లోతైన దర్యాప్తులో తేలింది.

## ఆయనవి ఆధారాల్లేని ఆరోపణలు: హరీష్ రావుకు ఎమ్మెల్యే కూనంనేని కౌంటర్

సింగరేణి సంస్థలో అవినీతి జరిగిందంటూ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. హరీష్ రావు ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం ఆరోపణలు మాత్రమే చేస్తున్నారని ఆయన కౌంటర్ ఇచ్చారు.ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే టీజీబీకేఎస్ నేతలు తమ స్వార్థం కోసం వేరే యూనియన్‌లోకి వలస వెళ్లిపోయారని కూనంనేని ఎద్దేవా చేశారు. కానీ, తమ యూనియన్ నాయకులు మాత్రం ఎప్పుడూ కార్మికుల శ్రేయస్సు కోసం ప్రాణాలిచ్చి మరీ పని చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.సింగరేణిలో ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గు మాయం అయ్యిందని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలతో తమకు ఎలాంటి సంబంధం



లేకపోయినా, అనవసరంగా తమను విమర్శిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు సింగరేణి సంస్థపై గతంలో బీఆర్ఎస్ పార్టీనే తప్పుడు లెక్కలు చూపించిందని కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణానికి సమాజంలోని ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గచ్చిబౌలిలోని శిల్పకళా వేదికలో ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో భారీ "సే నో టు డ్రగ్స్" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో






మాదకద్రవ్యాలకు ఏమాత్రం స్థానం లేకుండా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలు, వినియోగం విషయంలో ప్రభుత్వం ఏ దశలోనూ రాజీ పడబోదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఈగల్ ఫోర్స్, తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కోసం కఠిన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్తుకు ముప్పుగా పరిణమించే డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని, డ్రగ్స్ నియంత్రణలో పనిచేస్తున్న పోలీసు శాఖకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చట్టాలతో పాటు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక నాయకులు యువతను చైతన్యపరచాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేయించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామాల నుంచి నగరాల వరకు యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక యంత్రాంగంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక వాలంటీర్లుగా మారాలని, మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు చేరవేయాలని సూచించారు. చెడు మార్గం ఆకర్షణీయంగా కనిపించినా దాని అంతిమ ఫలితం వినాశనమేనని, సన్మార్గంలో నడవడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన యువతకు హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత సైనికుల్లా కదిలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సినీ నటుడు రామ్ పోతినేని, నటి మీనాక్షి చౌదరి యువతను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, మహిళా-శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు, పెద్ద ఎత్తున విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆర్థిక భద్రతపై ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

### తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు ఆర్థిక భద్రత కల్పించేలా పదహారు బ్యాంకులతో అవగాహన ఒప్పందాలు (ఎం.ఓ.యు) కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం తీవ్ర హర్షం వ్యక్తం చేసింది. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండిలోని ఎం.ఆర్.జి. గార్డెన్ లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు అధ్యక్షతన తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశాన్ని ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పద్నాలుగు లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కుటుంబాలకు గొప్ప భరోసా అని నాయకులు కొనియాడారు.గత రెండేళ్లలో ఉద్యోగుల డిమాండ్లకు గాను దాదాపు ముప్పై ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్లను పరిష్కరించి ముఖ్యమంత్రి తమ అభిమానాన్ని చూరగొన్నారని సంఘం ప్రతినిధులు ప్రశంసించారు. నిన్న రవీంద్ర భారతిలో జరిగిన సభలో ఉద్యోగుల సమస్యల పరిష్కార బాధ్యత తనదేనని సీఎం రేవంత్ రెడ్డి నొక్కి చెప్పడం, అధికారులు తనను సార్ అని కాకుండా రేవంత్ అన్నా అని పిలవాలని కోరడం ఉద్యోగ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించడం, పాత పెన్షన్ బకాయిల చెల్లింపులను వంద కోట్ల నుంచి రెండు వేల కోట్లకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రెండు



నెలల్లో ఏకంగా నాలుగు వేల కోట్ల రిటైర్ ఉద్యోగుల బకాయిలను పూర్తిగా చెల్లిస్తామని సీఎం హామీ ఇవ్వడాన్ని స్వాగతించారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులే బ్రాండ్ అంబాసిడర్లని, రెండు వేల నలభై ఏడు నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే మహత్తర లక్ష్యంలో ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని సీఎం పిలుపునివ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. తెలంగాణ ఉద్యోగులకు ఈ.హెచ్.ఎస్ (ఉద్యోగుల ఆరోగ్య పథకం) కార్డుల మార్గదర్శకాలను వెంటనే విడుదల చేసి వైద్య చికిత్సలను ప్రారంభించాలని కోరారు. శివశంకర్ కమిటీ వేతన సవరణ సంఘం (పీ.ఆర్.సీ) నివేదికను వెంటనే తెప్పించుకుని నలభై రెండు శాతం ఫిట్మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు బకాయిల విడుదలతో పాటు, రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలను, పెండింగ్ లో ఉన్న ఐదు కరువు భత్యం (డీ.ఏ) వాయిదాలను వెంటనే విడుదల చేయాలని తీర్మానించారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీ.పీ.ఎస్) రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓ.పీ.ఎస్) పునరుద్ధరించాలని, అలాగే జీ.ఓ 317 లో భాగంగా వచ్చిన జీ.ఓ 190 అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి వర్గానికి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణా రావు సహా ఇతర సాధారణ పరిపాలన (జీ.ఏ.డీ), ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు సమావేశం కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం. ఉపేందర్ రెడ్డి, కోశాధికారి ఎస్. సహదేవ్ తదితర కేంద్ర కమిటీ సభ్యులతో పాటు రాష్ట్రంలోని ముప్పై మూడు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, సచివాలయం, హైదరాబాద్ సిటీ ప్రతినిధులు, డెబ్బై ఆరు శాఖల ఫోరమ్స్ నాయకులు, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్-బ్రిటన్ వాణిజ్య ఒప్పందం ప్రయోజనాల కోసం వెయ్యి మంది సలహాదారుల నియామకం: కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

భారత్, బ్రిటన్ దేశాల మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ప్రయోజనాలను వ్యాపారాలు గరిష్ట స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా దేశవ్యాప్తంగా వెయ్యి మంది సలహా సిబ్బందిని నియమిస్తున్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. దీనికి అనుగుణంగా వాణిజ్య పోర్టల్ ను కూడా ఉన్నతీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. లండన్ లో జరుగుతున్న పదో వార్షిక భారత్, బ్రిటన్ వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి, రెండు వేల ఇరవై ఆరు జూలై పదిహేను నుంచి అమలులోకి రానున్న ఈ సరికొత్త వాణిజ్య ఒప్పందం ద్వారా ఏర్పడే అవకాశాలను వివరించారు. ఇప్పటివరకు జరిగిన ఒప్పందాల్లో ఇదే అత్యంత సమగ్రమైనదని, దీని ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ఏటా ఇరవై ఐదున్నర బిలియన్ పౌండ్ల మేర పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత్ గ్లోబల్ ఫోరమ్ సదస్సులో మాట్లాడిన మంత్రి పీయూష్ గోయల్, ఇరు దేశాల భాగస్వామ్యం కేవలం సంప్రదాయ వాణిజ్యానికే పరిమితం కాకుండా సాంకేతికత, దేశీయ కృత్రిమ మేధస్సు, కీలక ఖనిజాలు, రక్షణ, స్వచ్ఛమైన ఇంధనం వంటి వ్యూహాత్మక రంగాలకు సైతం విస్తరించిందని చెప్పారు. అనంతరం భారత హైకమిషన్, ఫిక్కీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు చెందిన సంస్థలు, తొలిసారి ఎగుమతులు చేస్తున్న వారితో కూడిన అతిపెద్ద, భౌగోళిక వైవిధ్యం ఉన్న భారతీయ వ్యాపార బృందానికి ఆయన ఘన స్వాగతం పలికారు. బర్మింగ్



హామ్ కు గుజరాత్ తో, మాంచెస్టర్ కు మహారాష్ట్ర తో ఉన్న అనుసంధానం వంటి ప్రాంతీయ అనుబంధాలు భవిష్యత్తు ద్వైపాక్షిక వృద్ధికి కీలక చోదకశక్తులుగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు. భారతీయ నిపుణులకు ఈ ఒప్పందం ద్వారా కలిగే ప్రయోజనాలను మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. బ్రిటన్ లో పనిచేసే అర్హులైన భారతీయ నిపుణులకు సామాజిక భద్రతా విరాళాల చెల్లింపుల నుంచి ఐదేళ్ల పాటు మినహాయింపు లభిస్తుందని, ఆ పొదుపు మొత్తాన్ని భారత్ లోని వడ్డీ వచ్చే, పన్ను రహిత ప్రావిడెంట్ ఫండ్ ఖాతాల్లో జమ చేసుకోవచ్చని వెల్లడించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని, వ్యాపారవేత్తలు బ్రాండ్ ఇండియాను ఆత్మవిశ్వాసంతో ప్రపంచానికి పరిచయం చేయాలని ఆయన ప్రోత్సహించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారతీయ సంస్థలు ముందంజలో ఉంటూ, అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ నూతన ఒప్పందం ద్వారా మార్కెట్ అవకాశాలు పెరగడంతో పాటు సేవలు, పెట్టుబడుల రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించబడతాయని, నిపుణుల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని మంత్రి పీయూష్ గోయల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

7
హైదరాబాద్
శనివారం,
27 జూన్ 2026

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక





# ఖుష్బూ కూతురు పెళ్లిలో మెరిసిన టాలీవుడ్ త్రయం..

### ఒకే ఫ్రేమ్‌లో చిరు, నాగ్, వెంకీ!


సీనియర్ నటి ఖుష్బూ సుందర్ కుటుంబంలో పెళ్లి సందడి నెలకొంది. ఆమె పెద్ద కుమార్తె అవంతిక వివాహం చెన్నైకి చెందిన శ్రవణ్ శ్రీనివాసన్‌తో అంగరంగ వైభవంగా జరిగింది. గోవాలోని ఓ ప్రముఖ రిసార్ట్‌లో జరిగిన ఈ వివాహ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ పెళ్లి వేడుకలో టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిరంజీవి-సురేఖ, నాగార్జున-అమల, వెంకటేష్-నీరజ దంపతులు సాంప్రదాయ దుస్తుల్లో మెరిసి వేడుకకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. వధూవరులను ఆశీర్వదించడంతో పాటు ఖుష్బూ కుటుంబంతో ఆప్యాయంగా గడిపారు. బాలీవుడ్ నుంచి అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్ కూడా ఈ వివాహ వేడుకలో పాల్గొన్నారు. అలాగే ప్రముఖ నటి త్రిష కూడా పెళ్లిలో సందడి చేశారు. 80, 90 దశకాల్లో వెండితెరను ఏలిన పలువురు ప్రముఖులు ఒకే వేదికపై కనిపించడంతో ఈ వేడుక సినీ అభిమానులకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. ముఖ్యంగా చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ ముగ్గురు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాక్సాఫీస్ వద్ద ఎన్నోసార్లు పోటీ పడిన ఈ ముగ్గురు స్టార్ హీరోలు నిజజీవితంలో మాత్రం ఎంతో సన్నిహిత మిత్రులుగా కొనసాగుతున్నారు. ఇప్పుడు ఖుష్బూ కుమార్తె వివాహ వేడుకలో వారు తమ జీవిత భాగస్వాములతో కలిసి కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





# యథార్థ సంఘటనలతో..!

ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ తనయుడు సుస్వర తరంగ్ హీరోగా పరిచయమవుతున్నాడు. సురవి విజన్స్ ప్రొడక్షన్ పతాకంపై వీరేష్ కోకా దర్శకత్వంలో పి.చక్రధర రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా గురువారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. దివ్యాని మొండల్ కథానాయికగా నటిస్తున్నది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు డాలీ క్లాప్‌నిచ్చారు. నేటి యువతరం ఆలోచనల్ని ప్రతిబింబించే కథాంశమిదని, ఈ సినిమా ద్వారా తమ అబ్బాయికి మంచి పేరొస్తుందనే నమ్మ కం ఉందని వందేమాతం శ్రీనివాస్ అన్నారు. 'నిజజీవిత సంఘటనల ఆధారంగా ఈ కథ రాసుకున్నా. అన్ని కమర్షియల్ అంశాలుంటాయి. హైదరాబాద్, వైజాగ్‌లలో చిత్రీకరణ జరుపుతాం' అని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: యస్.చంద్రశేఖరన్, సంగీతం: బిబిన్ అశోక్, దర్శకత్వం: వీరేష్ కోకా




# బాలకృష్ణ కొత్త సినిమా షురూ

అగ్ర కథానాయకుడు బాలకృష్ణ నటిస్తున్న 112వ సినిమా గురువారం ఏపీ రాజధాని అమరావతిలో లాంఛనంగా ప్రారంభమైంది. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని నిర్మిస్తున్నారు. బాలకృష్ణపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ఆయన అల్లుడు నారా లోకేష్ క్లాప్‌నివ్వగా, కుమార్తె తేజస్విని గౌరవ దర్శకత్వం వహించారు. బాలకృష్ణకు తాను వీరాభిమానినని, ఆయన సినిమాకు దర్శకత్వం వహించడం అదృష్టంగా భావిస్తున్నానని దర్శకుడు కొరటాల శివ పేర్కొన్నారు. ఈ దర్శకుడు, నిర్మాణ సంస్థతో తొలిసారి పనిచేస్తున్నానని, ఇదొక ప్రత్యేకమైన సందర్భమని బాలకృష్ణ అన్నారు. బాలకృష్ణ ఇమేజ్‌కు సరిపోయే విధంగా కమర్షియల్ అంశాలతో పాటు బలమైన భావోద్వేగాలతో దర్శకుడు కొరటాల శివ అద్భుతమైన కథను సిద్ధం చేశారని, అభిమానులకు ఈ సినిమా ఓ పండగలా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన సాంకేతిక నిపుణులు, ఇతర తారాగణం వివరాలను త్వరలో ప్రకటించనున్నారు.

# తొలిప్రేమ జ్ఞాపకాల్లో..!

హర్ష్ రోషన్, నక్షత్ర జంటగా నటిస్తున్న యువతరం సినిమా 'తెల్ల కాగితం'. రమేష్ బండ్రెడ్డి దర్శకుడు. కృష్ణ కొమ్మలపాటి నిర్మాత. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉన్నది. ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. తాజాగా ఈ సినిమాలోని తొలి పాటను మేకర్స్ విడుదల చేశారు. 'చిలకా..' అంటూ సాగే ఈ పాటను పూర్ణాచారి రాయగా, విజయ్ బుల్గానిన్ స్వరపరిచారు. అనురాగ్ కులకర్ణి ఆలపించారు. స్కూల్ వాతావరణంలో హీరోహీరోయిన్ల తొలిప్రేమ జ్ఞాపకాలను ఈ పాటలో చూడొచ్చు. స్కూల్‌డేస్‌లోని స్వచ్ఛమైన ప్రేమకు చెందిన అందమైన క్షణాలను దర్శకుడు హృద్యంగా తెరకెక్కించారని చిత్రబృందం చెబుతున్నది. ఈ చిత్రానికి కథ, మాటలు: నందు సవిరిగాన, కెమెరా: కేవీ గుహన్, నిర్మాణం: అరుణాచల క్రియేషన్స్.



# రెండొందల భాషల్లో 'వారణాసి'

హాలీవుడ్ సినిమాల్లో కంటే బాలీవుడ్‌లోనే తనకు వైవిధ్యమైన పాత్రల్ని పోషించే అవకాశం దక్కిందని గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా చెప్పింది. కేన్స్ లయన్స్ కాన్ఫరెన్స్‌లో ఆమె పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. బాలీవుడ్ కెరీర్ తొలినాళ్లలో అద్భుతమైన పాత్రలు దక్కాయని, ప్రతిభావంతులైన దర్శకులతో పనిచేశానని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం వృత్తి, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యం పాటిస్తున్నానని, గతంలో మాదిరిగా హడావిడిగా షూటింగ్‌లకు బయలుదేరే ధోరణి నుంచి బయటపడ్డానని చెప్పింది. హాలీవుడ్‌లో తనకు వస్తున్న అవకాశాలు పరిమితంగా ఉంటున్నాయని, భారతీయ సినిమా తరహాలో అక్కడ కూడా వినూత్న కథా చిత్రాల్లో నటించాలన్నది తన లక్ష్యమని ప్రియాంకచోప్రా అభిప్రాయపడింది. 'వారణాసి' చిత్రం గురించి చెబుతూ 'ప్రపంచంలోని 200 భాషల్లో ఈ సినిమాను డబ్బింగ్ చేస్తున్నారు. దర్శకుడు రాజమౌళి విజన్ అద్భుతం. హాలీవుడ్‌కు క్రిష్టోఫర్ నోలన్, స్పీల్‌బర్గ్ ఎలాగో.. భారతీయ సినిమాకు రాజమౌళి అలాంటి వారు' అంటూ ప్రశంసల్లో ముంచెత్తింది ప్రియాంకచోప్రా.



# 27 రోజుల కారాగార జీవితం ముగింపు.. బాల్క సుమన్‌కు తెలంగాణ భవన్‌లో ఘన స్వాగతం

### కోటపల్లి మండల శ్రేణుల ఘన సత్కారం.. శాలువాతో సన్మానం



**అర్జున్ సమాచారం జూన్ 26 మంచిర్యాల ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో అన్యాయంగా, అనైతికంగా వ్యవహరించి విద్యార్థి ఉద్యమ నాయకుడు, చెన్నూర్ మాజీ శాసనసభ్యుడు, ప్రభుత్వ మాజీ విప్, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ బాల్క సుమన్‌ను 27 రోజుల పాటు చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో నిర్బంధించిందని పలువురు నాయకులు ఆరోపించారు. చంచల్‌గూడ కేంద్ర కారాగారం నుంచి విడుదలైన అనంతరం డాక్టర్ బాల్క సుమన్ తెలంగాణ భవన్‌కు చేరుకోగా వేలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. నినాదాలతో తెలంగాణ భవన్ ప్రాంగణం మార్మోగింది. శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కోటపల్లి మండల సామాజిక మాధ్యమాల బృందానికి చెందిన బాపు నాయక్, రాజ్ కుమార్ యాదవ్, పూనం చెందు, తిరుపతి, రమేష్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొని డాక్టర్ బాల్క సుమన్‌కు అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేపట్టిన పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు డాక్టర్ బాల్క సుమన్ నాయకత్వంలో ప్రజా ఉద్యమాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనకు లభించిన ప్రజాభిమానమే తెలంగాణ భవన్ వద్ద కనిపించిన భారీ జనసందోహానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# చెన్నూర్‌లో ఓటరు జాబితా ప్రక్షాళనకు శ్రీకారం

### మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి సూచనలతో,



**అర్జున్ సమాచారం జూన్ 26 మంచిర్యాల ప్రతినిధి:**

చెన్నూర్, జూన్ 26: శుక్రవారం చెన్నూర్ పట్టణంలో ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి ప్రతినిధులకు పార్టీ బలోపేతం, ఓటరు నమోదు, పేర్ల సవరణ, ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రతి బూత్ పరిధిలో పార్టీని బలోపేతం చేయడంలో బూత్ స్థాయి ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, చెన్నూర్ బ్లాక్ ఇన్‌చార్జి పుల్లూరి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి, చెన్నూర్ మండల ఇన్‌చార్జి కొండు వెంకటేష్, కాంగ్రెస్ నాయకుడు లింగంపల్లి మహేష్, బూత్ స్థాయి అధికారి ఉమా మహేశ్వరి, బూత్ స్థాయి ప్రతినిధి ఒద్ది సచిన్ పాల్గొని ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియను ప్రారంభించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, సవరణలు, మార్పులు చేయించుకోవాల్సిన ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నాయకులు కోరారు.

# జగిత్యాలలో పులి వేషాల సందడి

**అర్జున్ సమాచారం జూన్ 26 జగిత్యాల ప్రతినిధి :**

మొహరం పర్వదిన వేడుకల చివరి రోజు శుక్రవారం జిల్లాలో పులి వేషాల సందడి విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయబద్ధంగా పులి వేషాలు ధరించిన యువకులు పట్టణంలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ భక్తులను, ప్రజలను ఆకర్షించారు. రంగురంగుల




అలంకరణలు, వినూత్న ప్రదర్శనలతో పులి వేషధారులు సందడి చేయగా, చిన్నారులు, యువత ఉత్సాహంగా వీక్షించారు. మొహరం సందర్భంగా తమ మొక్కులు చెల్లించుకునే భాగంగా పలువురు పులి వేషాలు ధరించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. చివరి రోజు నిర్వహించిన ఈ ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లాలోని పలు గ్రామాలు, పట్టణాల్లో కూడా పులి వేషాల సందడి కనిపించగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. యువత భవిష్యత్తును కాపాడుకుందాం.


### జైపూర్‌లో అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం ఘన నిర్వహణ.. అవగాహన పరుగులో భారీగా పాల్గొన్న అధికారులు, జవాన్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు



**అర్జున్ సమాచారం జూన్ 26 మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల జిల్లా, జైపూర్:జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈగిల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో రెండు కిలోమీటర్ల అవగాహన పరుగును నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందనను రాబట్టింది. అవగాహన పరుగులో సహాయ పోలీసు కమిషనర్, పోలీసు ఉపనిరీక్షకుడు, సీఐఎస్‌ఎఫ్ జవాన్లు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమాజాన్ని మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాదు, కుటుంబాలను, సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తుకు బానిస కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లల ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే వెంటనే గుర్తించి సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. విద్యార్థులు విద్యపై పూర్తి దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడలు, యోగ, సాంస్కృతిక కార్యక్రమాల వైపు ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం పోలీసు శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ప్రజల సహకారం ఉంటే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి పాఠశాల, ప్రతి కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో చైతన్యం తీసుకురావడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ వ్యక్తం చేశారు. యువత ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం సమాజమంతా కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా పాల్గొన్న వారందరూ మత్తు పదార్థాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# జైపూర్‌లో మూడు ప్రెస్ క్లబ్‌లు... ప్రజలు, అధికారులు అయోమయంలో!




**అర్జున్ సమాచారం జూన్ 26 మంచిర్యాల ప్రతినిధి:**

జైపూర్ మండల కేంద్రంలో ప్రస్తుతం మూడు వేర్వేరు ప్రెస్ క్లబ్‌లు కొనసాగుతుండటంతో ప్రజలు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒకే ప్రాంతంలో మూడు ప్రెస్ క్లబ్‌లు ఉండటంతో ఏ కార్యక్రమానికి ఏ ప్రెస్ క్లబ్‌ను ఆహ్వానించాలి, అధికారిక సమాచారం ఎవరికి అందించాలి అనే విషయంలో అయోమయం నెలకొంటోందని చెబుతున్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నిర్వాహకులు కూడా ఈ పరిస్థితి వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. పత్రికా విలేకరులు ఐక్యంగా ఉండి ఒకే వేదికపై పనిచేస్తే ప్రజా సమస్యలను మరింత సమర్థవంతంగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మరింత బలంగా నిలవగలరని పలువురు సామాజికవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జైపూర్‌లోని అన్ని ప్రెస్ క్లబ్‌ల ప్రతినిధులు పరస్పర చర్చల ద్వారా ఏకాభిప్రాయానికి వచ్చి ఒకే ప్రెస్ క్లబ్‌గా ఏర్పడితే ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకులకు సౌలభ్యం కలుగుతుందని స్థానికులు కోరుతున్నారు.

# రోళ్ల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి అడ్లూరి..

**అర్జున్ సమాచారం జూన్ 26 జగిత్యాల ప్రతినిధి :**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని రోళ్ల వాగు ప్రాజెక్టు సంబంధించిన అటవీశాఖ అనుమతులు పూర్తి చేసి ఈవాన కాలం సీజన్ లో సాగు నీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తోపాటు నీటిపారుదల శాఖ అటవీ శాఖ అధికారులతో కలిసి రోళ్లవాగు ప్రాజెక్టును మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం చేసే క్రమంలో డీపీఆర్ పూర్తి అయిన తర్వాత ప్రాజెక్టుల నిర్మాణం చేస్తారని అన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోళ్లవాగు ప్రాజెక్టుకు ఏలాంటి డీపీఆర్ లేకుండానే పనులు ప్రారంభించారని మంత్రి అడ్లూరి ఆరోపించారు. 2016లో ఏలాంటి అనుమతులు లేకుండా అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు గారు పనులు ప్రారంభించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. రూ. 60 కోట్లతో ప్రారంభించిన రోళ్ల వాగు ప్రాజెక్టు 2023 డిసెంబర్ వరకు రూ. 153 కోట్లకు పెంచారని అన్నారు. అంచనాలు పెంచినప్పటికీ రోళ్ల వాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ లు పూర్తి చేసుకున్నారని ధర్మపురి నియోజకవర్గ ప్రాజెక్టులను మాత్రం పెండింగ్ లో పెట్టారని మంత్రి అడ్లూరి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోళ్ల వాగు ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించి అన్నదాతలకు సాగునీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్మాణ సంస్థకు ఇవ్వాల్సిన రూ. 40కోట్లు చెల్లించడంతో పాటు రెవెన్యూకు సంబంధించిన 800 ఎకరాల భూమిని అప్పగించడం జరిగిందని మంత్రి వివరించారు. రిజర్వు ఫారెస్ట్ అనుమతుల కోసం రూ. 32 లక్షలు డిపాజిట్ చేయడం జరిగిందని మంత్రి వివరించారు. రిజర్వ్ ఫారెస్ట్ అనుమతులతో పాటు అటవీ శాఖ అనుమతులు సాధించి ఈవానకాలంలో సాగునీటిని రైతులకు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. 15 రోజుల్లో ప్రాజెక్టు కు గేట్లు బిగించి పాయింట్.25 టీఎంసీల నీటిని నిలువ చేసి రైతులకు వానకాలం సీజన్ లో సాగు నీటిని అందిస్తామని మంత్రి తెలిపారు.



# ఆన్‌లైన్‌లోనూ నమోదు చేసుకోవచ్చు

### సర్ ప్రక్రియపై కీలక ప్రకటన

**న్యూఢిల్లీ,**

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైంది. జులై 24వ తేదీ వరకు దీనిని నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. ఈ ప్రక్రియల భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందిస్తున్నారు. ఓటర్లు వీటికి పూర్తి చేసిన తర్వాత బీఎల్‌వోలకు అందించాల్సి ఉంటుంది. ఎన్యూమరేషన్ ఫారంలు అందించిన రెండు, మూడు రోజుల తర్వాత బీఎల్‌వోలు మళ్లీ ఇంటింటికి వెళ్లి ఈ ఫారాలను స్వీకరిస్తారు. తెలుగులో కూడా ఈ పత్రాలు ఉంటాయి. దీంతో




నిర్లక్ష్యరాస్యులు కూడా సులువుగా అర్థం చేసుకుని ఫారం నింపవచ్చు. ప్రతీ రోజు 50 ఇళ్లకు వెళ్లి బీఎల్‌వోలు ఈ దరఖాస్తులను అందించాల్సి ఉంటుంది. గుడవు తేదీలోపు ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్‌వోలకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు చూస్తున్నారు. ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెలంగాణలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. వీరందరికి బీఎల్‌వోలు అందించాలి. అనతరం ఓటర్లు వాటిని పూర్తి చేసి తిరిగి అందించాలి. బీఎల్‌వోలు తీసుకోకపోతే ఈసీ టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. జులై 24వ తేదీలోపు వీటిని ఓటర్లందరూ అందించాల్సి ఉంటుంది. అయితే ఆఫ్‌లైన్‌లోనే కాకుండా ఆన్‌లైన్‌లో కూడా ఎన్యూమరేషన్ ఫారం నింపవచ్చు. ఈ విషయం చాలామందికి తెలియక ఆన్‌లైన్ సౌకర్యం ఉపయోగించుకోలేకపోతున్నారు. ఎమ్యూనరేషన్ పత్రాలను ఈసీ వెబ్‌సైట్ ద్వారా సమర్పించవచ్చు. మొబైల్ నెంబర్ ద్వారా ఓటీపీతో లాగిన్ అయ్యి సులువుగా ఫారం నింపవచ్చు. ఆఫ్‌లైన్ లేదా ఆన్లైన్.. ఈ రెండిటిల్లో ఏ విధానం ద్వారా అయినా సమర్పించవచ్చు.

# మతం మారినంత మాత్రాన రిజర్వేషన్లు వర్తించవు

### ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమైనవి

### సంచలన తీర్పు వెల్లడించిన మద్రాస్ హైకోర్టు

**మద్రాస్,**

మతం మార్పిడులు, రిజర్వేషన్ల ప్రయోజనాలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఇతర వెనుకబడిన వర్గాల నుండి ఇస్లాం మతంలోకి మారిన వారికి "వెనుకబడిన తరగతి ముస్లిం" కేటగిరీ కింద రిజర్వేషన్ ప్రయోజనాలను కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును హైకోర్టు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ పూర్తిగా కొట్టివేసింది. 2024 మార్చి 9న తమిళనాడు ప్రభుత్వం ఒక ప్రత్యేక ఉత్తర్వును జారీ చేసింది. దీని ప్రకారం... వెనుకబడిన తరగతి ), అత్యంత వెనుకబడిన తరగతి , డినోటిఫైడ్ కమ్యూనిటీస్ ), షెడ్యూల్డ్ కులాల (రాజ)కు చెందిన వ్యక్తులు ఇస్లాం మతంలోకి మారినప్పటికీ, వారు 'బీసీ ముస్లిం' కేటగిరీ కింద రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం కొనసాగించవచ్చని పేర్కొంది. అంతేకాకుండా, ప్రభుత్వం నోటిఫై చేసిన ఏడు ప్రత్యేక బీసీ ముస్లిం వర్గాలలో ఒకదానికి చెందిన సభ్యులుగా వారిని గుర్తిస్తూ కమ్యూనిటీ సర్టిఫికేట్లు జారీ చేయడానికి కూడా ఈ ఉత్తర్వు అనుమతించింది. తమిళనాడు ప్రభుత్వ భావన చట్టపరంగా మరియు భావనాత్మకంగా పూర్తిగా తప్పని మద్రాస్ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. "ఇస్లాం మతంలోకి మారిన వ్యక్తి వెనుకబడిన తరగతి ముస్లిం హోదాను పొందలేరని మేము నిర్ధారిస్తున్నాము. మతం మారిన వ్యక్తి కేవలం ఒక ముస్లిం మాత్రమే అవుతాడు, అంతే తప్ప ప్రత్యేక వర్గానికి చెందడు" అని కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఏడు ప్రత్యేక వెనుకబడిన ముస్లిం వర్గాలలో అన్సార్, దక్కనీ ముస్లింలు, దుబేకుల, లబ్బాయి, మాపిళ్ళ, షేక్, సయ్యద్ ఎవరైనా కొత్తగా మతం మారిన వారిని సభ్యునిగా పరిగణించడం సాధ్యం కాదని, అందువల్ల వారు ఆ వర్గం కింద రిజర్వేషన్లు పొందడానికి అర్హులు కారని కోర్టు తేల్చి చెప్పింది. జూలై 2008లో జారీ చేసిన ఒక ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా తమిళనాడులోని పైన పేర్కొన్న ఏడు ముస్లిం వర్గాలను ప్రత్యేక కేటగిరీలో చేర్చారు. అయితే, ఇతర సామాజిక వర్గాల నుండి ఇస్లాంలోకి మారిన వారికి కూడా ఈ సర్టిఫికేట్లు ఇవ్వాలనే 2024 నాటి ప్రభుత్వ నిర్ణయం చెల్లదని హైకోర్టు స్పష్టం చేయడంతో తమిళనాడు ప్రభుత్వానికి దౌత్యపరంగా పెద్ద ఎదురుదెబ్బ తగిలింది.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.